**నీలగిరి నిత్యపద్యం**

సమయపాలనమ్ము సమదృష్టితోనుండు
కాలసూచికెపుడు కష్టమనక
తలనువంచకుండ తారతమ్యము లేక
కదిలిసాగుచుండు క్రమముగాను

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

**పూర్తి వివరాలకు**

తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.



సంచిక 36 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | ఆగస్టు 04, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్

# శస్త్రచికిత్సలు పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదరనిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య



బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల ను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జే లోనూ విజయ వంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహి స్తున్న ట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరే షన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవల ను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

### ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం

# సంతోషకరం



**ఢిల్లీ, ఆగస్టు 3 :** డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ర్ఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్ని రకాలుగా బాధ్యత వహిం చానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లపా టు ఈ మైన్ నడుస్తుంది. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోష కరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ర్ఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

### జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

# గుర్తింపు కార్డులు జారీ చేస్తాం



**హైదరాబాద్, ఆగస్టు 3:** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడం తో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### వాటిపై వివరణ ఇచ్చేందుకు మోదీ, అమిత్ షా సభకు రావాలి



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనల అణచివేత, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని వివరించేందుకు ప్రధాని మోదీ, అమిత్ షా పార్లమెంట్‌కు రావాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై ఇరువురు సభకు వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ అంశాలపై మోదీ, అమిత్ షా తమ వైఖరి ఏంటో తెలియజేయాలని కోరారు. ఈ మేరకు ప్రముఖ వార్తాసంస్థతో ఏఎన్ఐతో మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యానించారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జులై 20న విద్యార్థులు చేపట్టిన నిరసనలను మోదీ ప్రభుత్వం నిర్వహించిన తీరును మల్లికా ర్జున ఖర్గే తప్పుపట్టారు. "ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సమయంలో స్టూడెంట్స్‌పై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

### నేను సంతోషంగా లేను..

# తీవ్ర ఆగ్రహంతో ఉన్నాను


**సికింద్రాబాద్ :** ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ముగింపు ఘట్టానికి చేరుకుంది. బోనాల ఉత్సవాల్లో అత్యంత కీలకమైన సంప్రదాయ 'రంగం' కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చిండీ (మట్టికుండ) పై నిలబడి అమ్మవారి భవిష్యవాణిని వినిపించారు. ఆలయంలోకి ప్రవేశించిన ఆమె తీవ్ర భావోద్వేగానికి, ఆగ్రహానికి లోనై మాట్లాడటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తన ప్రశ్నలకు ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని, చెప్పిన మాటలను ఆచరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అమ్మవారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ఏదీ?.. నేను ఆగ్రహంతో ఉన్నాను. రంగం భవిష్యవాణిలో స్వర్ణలత మాట్లాడుతూ అధికారుల తీరుపై, ప్రజల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..నేను సంతోషంగా రాలేదు.. తీవ్ర ఆగ్రహంతో వచ్చాను! గత రెండేళ్లుగా నా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆ పని పూర్తి చేయలేదు. మీపై నాకు కోపం ఉన్నప్పటికీ, ఎలాంటి ప్రమాదాలు రాకుండా నేనే కాపాడుకుంటూ వస్తున్నాను. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. మరో ఆరు నెలల్లో నా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తి చేయాలి. అది పూర్తయితే మీరు కోరినవన్నీ నెరవేర్చి మేలు చేస్తాను. భారీ వర్షాలు, అగ్నిప్రమాదాల హెచ్చరికఈ ఏడాది ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశముందని భవిష్యవాణిలో స్పష్టం చేశారు..వర్షాలు ు వరదలు: ఈ సంవత్సరం



వర్షాలు కుంభవర్షాల్లా కురుస్తాయని, భారీ వర్షాలు ఇంకా వరదల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయే, కొట్టుకుపోయే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ప్రమాదాలు: ఆకస్మిక అగ్నిప్రమాదాలు, తీవ్ర ప్రాణనష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అయితే పాడిపంటలు మాత్రం సమృద్ధిగా బాగుంటాయని ఓదార్చారు.

### డేటా ఆధారిత పాలనకు

# ప్రాధాన్యం ఇవ్వాలి



**అమరావతి, ఆగస్టు 3 :** అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీ జీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. పై అధికారులకు సీఎం మార్గ నిర్దేశం చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీ ఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.

### పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి చేసిన

# మాట వాస్తవం



**హైదరాబాద్, ఆగస్టు 3:** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం.. ఆయనపై రేవంత్ సర్కార్ ఒత్తిడి చేసిన మాట వాస్తవమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంత మంది ప్రభుత్వంలో ఉన్న వెదవలు ఆయన చేస్తున్న దాడిని, విమర్శలను తట్టుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్దిసుదర్శన్ రెడ్డి ఇదే భవన్ నుంచి ఇదే సీట్‌లో కూర్చొని సివిల్ సప్లై స్కాంను బయటపెట్టారు. ఇదే సీట్‌లో కూర్చొని విద్యాశాఖలో జరిగిన బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని బయటపెట్టారు. మా సుదర్శన్ రెడ్డి అంతటితో ఆగకుండా ఆ కాగితాలు, ఆధారాలు తీసుకెళ్లి ఈడీ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ ఇచ్చారు. తర్వాత సుప్రీంకోర్టుకు పోయాడు. బాధాకరమెక్కడంటే సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరునాడు మాకు సుప్రీంకోర్టు నుంచి కొంత రిలీఫ్ వచ్చింది.. గైడెన్స్ కూడా వచ్చింది. వీరికి నోటీస్ వచ్చింది. ఇది వాస్తవం ఈ రాష్ట్రంలో మా నాయకులెవరినీ కూడా వేధించకుండా, టార్చర్ చేయకుండా ఈ ప్రభుత్వం లేదు. దురదృష్టవశాత్తు సుదర్శన్ రెడ్డి విషయంలో అన్యాయం జరిగింది. మీరు చూశారు కదా.. అన్నారు. బీసీ రిజర్వేషన్లు మోదీ ఆపారని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నడు. నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు. విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. ఉద్యోగాలు తగ్గిపోయాయి. 7 వేల ఐటీ ఉద్యోగాలు పోయాయి. ఎందుకు పోయా యో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.

### న్యాయమూర్తుల సంఖ్య సవరణ

# బిల్లు ఆమోదం



**ఢిల్లీ:** లోక్‌సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026 ఆమోదం పొందడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో దాదాపు లక్ష పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్క సంవత్సరంలో 65 వేల కేసులను డిస్పోజ్ చేస్తే.. 75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. దీంతో కేసుల విచారణను వేగవంతం చేయాలనే లక్ష్యంతోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. జడ్జిల సంఖ్య పెంపుతో కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2019లో ఒకసారి, ఇప్పుడు మరోసారి జడ్జిల సంఖ్య పెంచారని తెలిపారు. దేశ ప్రజలకు వేగంగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కేంద్రం రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశంసించారు. కొలిజియం విధానానికి వ్యతిరేకంగా సర్వీస్ కమిషన్ తీసుకురావాలని గతంలో ప్రయత్నం జరిగిందని, అయితే సుప్రీంకోర్టు దానిని కొట్టివేసిందని రఘునందన్ రావు గుర్తు చేశారు.

# నీలగిరి - సాహితీ సంగమం-16

## చాటువులు

కం
లతకు జత తీవ నుండును
జతగొని ప్రాకుచు ననువుగ సాగును పైనన్
సుతునకు  తండ్రియె గురువౌ
పితరుని  విడువక  నడచిన బిడ్డడె పొలయున్

కం
ధాతుగుణ భూమి యైనను
పాతిన జాతి మొలకలును పాడగుచుండున్
పాతుకొనక నతి సాగున
ఊతము చెడి పట్టు వీడి భూమిని నొరుగున్

కం
ఇరువుర నొక్కటి చేయును
నరమరికలు లేక నయిన నది విడ దీయున్
పరిభాషణ బలమెంతయొ
మరి పలికెడి మాటటునిటు మారిన చేటే

**సత్యనారాయణ బొలిశెట్టి,**
**హైదరాబాద్ఓ**

## ఆడదంటే ఆదిశక్తి

సీసం:

చేతినందించిన చింత దీర్చును నీకు
చెలిమి చేయుదువేని బలిమియౌను!
ఆదరించితివేని అనురాగ
మొలికించు!

ఆపదలో నున్న యాదు కొనును!
ప్రేమను కురిపించ పెన్నిధిగా మారి
సన్నిధి నొదలదు సంత సించి!
పేదరికము నందు పెనిమిటి
తోడుండి
బాధలు బాపును భాధ్యతెరిగి!

ఆ. వె:
ఆడదనిన నీవు అలుసుగా చూడకూ
ఆది శక్తి తాను అవని లోన!
అర్ధ భాగమోయి ఆకాశమున తాను
వినును కృష్ణ! నీవు వివరముగను!!

**ఎర్రన,**
**తుంగతుర్తి,**

## సెల్ ఫోన్ -- హెచ్చరిక

సెల్ ఫోన్ చూడ చిన్న గుండు
ఎన్నో విషయాలు చెప్పుచుండు
అన్ని ప్రయోజనాలే కావురా...
ఎన్నో నష్టాలు ఉన్నాయిరా!
?మంచికే దానిని వాడాలిరా.
ఆన్ లైన్ వాడేటప్పుడు జాగ్రత్తరా..
సైబర్ నేరగాళ్ల మాయల పడకురా!
?పాస్‌వర్డ్, ఓటీపీ చెప్పద్దురా
బ్యాంకులోని సొమ్ము మాయమవునురా !
ఊరికే ఫోన్ ను చూడద్దురా
కంటిచూపునది తగ్గించునురా!
?రాత్రింబవళ్ళు రీల్స్ తో
నిద్రలేని పెద్ద సమస్యతో...
ఎన్నెన్నో అందాలను చూపిస్తూ
మన సమయం వృథా చేస్తుందిరా !
?ప్రకృతితో బంధం తెంచుతుందిరా
వికృతి అలవాట్లు పెంచుతుందిరా!
ఫోన్‌ను కాస్త దూరంగా పెడదాం
ఇకపై దాని మాయలో పడకుండా ఉందాం!

**గడ్డం అభిలాష్,**
**డిప్లమా సెకండ్ ఇయర్,**
**సిద్దిపేట.**

## గురు పౌర్ణమి-ఆట వెలదులు

తల్లి ప్రథమ గురువు తండ్రి
మలిగురువు
కన్నవారి ప్రేమ  గాచుచుండు
బ్రతుకు విద్య దెలుపు బాధ్యత
గురువుదే
వినుము లక్ష్మి మాట! విరుల తోట!

గురువు జ్ఞానమొసగి గుర్తింపు
నిచ్చును
బ్రతుకు సమరమందు బలమునిచ్చు
గురువు లేక విద్య
గరపసాధ్యముగాదు
వినుము లక్ష్మి మాట!విరుల తోట!

అడగకుండ మనకు
నన్నివిద్యలునేర్పు
నోర్పుతోడ నతడు మార్పు దెచ్చు
తల్లి దండ్రి వోలె తాను మేలును
గోరు
వినుము లక్ష్మి మాట!విరుల తోట!

**వరలక్ష్మి యనమండ్ర**
**హైదరాబాద్**

## వ్యాసభగవానుడు

పంచచామరము
ప్రరూఢమైన జ్ఞాన మెంతొ
భద్రపర్చిపెమ్మిగా
విరాజమానమై ప్రగాఢ వెల్గులీనె
ధాత్రినిన్
వరమ్ముగా రచించినారు
వాఙ్మయమ్ముధాటిగా
పరాశరాత్మజా నతంబు భక్తిమీర
మ్రొక్కెదన్
తే.గీ.
ధరణిలో చిరంజీవియై ధర్మమెపుడు
నిలుచునటులరక్షగనుండు,నెమ్మితోడ
విధివిధానముల్ విరచించి  వేదవిదుడు
మేలు జేసెమిక్కిలి ఘన మేధికతడు
తే.గీ
వ్యాసభగవానునిన్ స్తుతింపతరమౌనె
వ్రాసె నష్టాదశపురాణ ,భారతమ్ము
భాగవతములు ,వర్ధిల్లె ప్రాభవముగ
వారి మూర్తిని స్మరియించి
ప్రణతులిడుదు

**మాతా గంగాభవాని**
**శాంకరీ దేవి,చెన్నై.**

## లోకరీతి!

గజల్:

మనిషి మదిలో  మర్మమెరుగుట నేర్వనందుకు నవ్వనా!
దుఃఖ జలధిని ఈద లేకను తేలనందుకు నవ్వనా!

మనసు కోవెల, ప్రేమ దేవత కొలువుదీరగ కొరతేది?
ఆరుగురు శత్రువుల పోరున గెలవనందుకు నవ్వనా!

మత్సరమ్మను మకిలి పట్టెను మనిషి మధ్యని మమతకే!
బుద్ధదేవుని భూమి నాదని తెలియనందుకు నవ్వనా?

చెలిమి నైనా విడిచి పెట్టదు చుప్పనాతిది స్వార్థము!
స్నేహ భావము నల్ల పూసై పోయినందుకు నవ్వనా!

వలపు తోటలు వెతల పూటలు మదికి వేటుల చేటులే!
దివ్వె చుట్టూ  తిరుగు పురుగులు ఆగనందుకు నవ్వనా!

జీవితము గ్రంథాలయం, అనుభవాలె పుస్తకాలు!
ఆత్మదర్శన వెలుగు బాటను పట్టనందుకు నవ్వనా?

స్పర్ధ విద్యను చూపి గెలుచుట కుసుమ తలచెను నైజమని!
స్వర్గమందగ నిచ్చెనేయుట మాననందుకు నవ్వనా!

**కుసుమ ఉప్పలపాటి**

## నేస్తం

కవిత

నేస్తమా ఓ నేస్తమా
నీతో గడిపిన బాల్యం, అయ్యింది
నాకు చిరస్మరణీయం
నీతో గడిపే ప్రతిక్షణం, చేస్తుంది
నన్ను ఉత్తేజితం
ఎంతో మంది స్నేహితుల లోటును
తీర్చే ఎకైక స్నేహితురాలివి నువ్వే

నేస్తమా ఓ నేస్తమా
కల్మషం లెని నీ గుణం, చేస్తుంది
నన్ను నిర్గుణం
నీ ప్రతి మద్దతు, నా కష్టకాలానికి
చూపింది పరిష్కారం
వీనులవిందైన నీ మాటలు,
అయ్యాయి ఒక మధుర జ్ఞాపకం

**సంగీత**
**కరీంనగర్**

## మతసామరస్యము

తే.గీ.

కులము జెప్పక మెలగుచు గుణము
జూపిమతము దెలుపక మసలుచు
మమత తోడమంచితనమును
మనుజులు మదిని
నింపిసామరస్యము తోడుత
సాగవలెనుతే.గీ.మనుజుల నడుమ
నేల యీా మతము కులము
నీటికి కులమతములున్న నిలువ
లేవువాయు వనుసరింప కులము
శ్వాస పోవుకులము మతమను
గోడలు కూల ద్రోయి
తే.గీ.వీడి జనులు కులమత
విద్వేషములను కరుణ గలిగి
నడచినంత కలసి మెలసి
శాంతి సమభావనల తోడ సాగి
నంతవెల్లివిరియు నానందము
శ్వమందు

**మరింగంటి శ్రీనివాస్**
**హైదరాబాద్**

## ఆకలి...

ఆకలి పుట్టడమే ఒక వరం

ఆకలి తీర్చే పదార్థాలు ఎంతో బలం

ఆకలి లేకుంటే అనర్థం

ఆకలి కోసం శ్రమ అత్యవసరం

ఆకలి శ్రమ రెండూ జీవాధారం

శ్రమతో ఆకలిని జయిద్దాం

ప్రేమతో రెంటినీ స్వీకరిద్దాం

**శశిశేఖర్ అల్లంకి**
**ఏలూరు**

## ఆరుద్రపురుగులు

మ.మఖమల్ వస్త్రము చుట్టినట్లు నునుపై
మాంజిష్ట వర్ణంబుతో
సుఖదుఃఖాలకతీతమై పొలములో
శోభించునీయుర్వర న్
మఖదీప్తిన్ వసుధాస్థలిన్ తిరుగుచున్
మాదావళీమౌనియై
నఖరేఖన్ ధరనింద్రగోపమలరున్
నవ్యోథమై హర్షమై.

శా.ఆరుద్రాంకిత కాలమందు భువిలో
నారుద్ర సత్కార్తె లో
నారుద్రుంబలెరుద్రవర్ణ రుచితో
నాక్షేత్రమందుల్కలై
శ్రీరమ్యాకృతిదోచి ,పోవునగదా
,సేవింపసౌందర్యమే
మీరంగానివియగ్నికీటకములై
మీటుంగదా చిత్తముల్.

**గాయత్రి దేవి**
**హైదరాబాదు**

## దైవీ శక్తి

నిద్దుఱ పోయే వేళన
సద్దును సేయక నడుపుచు
జవముల నిలిపే
యొద్దిక యెవ్వఱిదోయీా
యద్దము నడిగిన దెలియును!
యది దైవమనే.

కంటికి కాననివెన్నో
యింటన నుండును గనుమయ!
యే రీతిగ నీ
వెంటన నుండెడి శక్తిని
తుంటరివై లేదని యను దోషము
వలదే.
ఉర్విన ముందు తరంబుల
పూర్వీకులు లేరని మఱి బోధన
కలదే?
నిర్వాణమునొసగెడు యా
సర్వేశ్వరునే గనని చాటుటనేలా

**దుర్గామాధురి**
**హైదరాబాదు**

## ఆ!వె!! - ప్రహేళికలు

పాము కాటు వేయు పాలిచ్చు
జంతువు
తల్లి సమము కుక్క దాడిచేయు
దొంగను గనినంత చెంగుచెంగు
నెగురు
జింక వేపపుల్ల చేదు, కృష్ణ!!

పాలకూరపప్పు ప్రాణాలు దీయును
పాముకాటు నాకు పసరుబోయ
పుండుమానుచుండు పొదుపు లేని
యెడల
పొందలేరు సుఖము భువిని కృష్ణ!!

కాకిగోడమీద కాళ్ళను రక్షించు
చెప్పుల జత వినును చెవులురెండు
మధురగీతములను మాటదప్పెడి
వారు
సిగ్గుపడుచు వంచు శిరసు; కృష్ణ!!

**గడ్డం కృష్ణారెడ్డి రేపాల**
**సూర్యాపేట!!**

## గురు పున్నమి సందర్భంగా సాయి స్తుతి :

షిరిడీ నివాసుడ శ్రీసాయి బాబ!
సాయి!సాయనుచును  సతతము
కొలుతు

కలియుగ మంతయు కలుషిత
మాయె,
సజ్జన రక్షణ సలుపుమ సాయి!
మమతను పెంచుచు మనుజుల
మధ్య,

మతకల హములను మాపుమ సాయి!
ధర్మము నిలబెట్టు దయ జూపి
సాయి!
వినతిని వినవయ్య వివరము గాను!

**వసుమతీ జగన్నాథం.**
**హైదరాబాద్.**

## "ప్రశ్నలు"

సీ.
ఎంత కష్టపడిన నంత ఫలము
నిచ్చు
విద్యయై బాల్యపు వింత
ప్రశ్న,
ఎంత వయసు పెండ్లి యెప్పుడని
పొడిచి
యవ్వనమున జను లడుగు
ప్రశ్న,
ఎంత సంపాదన యెంత స్థిర
చరాస్థు
లంచు కౌమార్య మర్పించు
ప్రశ్న,
ఎంత గడిచె మరి యెంత
కాలమనుచు
వార్ధక్య మడిగిన వ్యథను
ప్రశ్న.
తే.గీ. :
ప్రశ్నలకు సమాధానముల నెరుగు
విధి
వలయమై లాగుచు బ్రతుకు బండి
నరుల
కర్మ ఫలముగ జరుపును కాలగతిని
దైవ చింతన సూత్రమై
తారణముగ.

**వేగరాజు సాయి వర ప్రసాద్,**
**హైదరాబాదు**

## విష్ణుతేజుడు

తే. గీ.
వ్యాసభగవానుడు రచించె
భారతమును.
వేదముల విభజించిన విమల యశు
డు.
ఘన పురాణముల వచించి
జనహితుడయి
జ్ఞాన సంపద పంచిన ప్రాజ్ఞుడతడు./
తే. గీ.
విష్ణుతేజుండు జన్మించె పృథ్విపైన
భారతీయ సంస్కృతికి తెచ్చెను
ప్రాభవమును
తరతరంబులు కీర్తితో ధన్యుడైన
వ్యాసునిన్ గొల్చినన్ గల్గు పరమ
పథము./
తే. గీ.
ఇలను గురువును పూజించి విలువ
తెలిసి
శాస్త్రవిద్యలన్ బఠియించి జ్ఞాను
లగుచు
మహిని శాంతితో చరియింప
మనుజులెల్ల
భావితరములు వర్ధిల్లు భవ్య గతిని.//

**టి. వి. యెల్. గాయత్రి.**
**పూణే. మహారాష్ట్ర.**

RNI - TELTEL/2023/87644

# కోతుల బెడదను తగ్గించేందుకు
## మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చర్యలు



**ఖానాపూర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ పట్టణంలో కోతుల బెడదను తగ్గించేందుకు మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోతులు పట్టే సిబ్బందితో కలిసి పట్టణంలోని అన్ని వార్డుల్లో కోతులను పట్టి పునరావాస కేంద్రాలకు పంపే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే పట్టణంలో కోతుల సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్, కౌన్సిలర్ నాయకులు ప్రకాష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మనోజ్, మల్లేష్, అజీమ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రక్రియ 100 శాతం పూర్తి



**ఖానాపూర్, ఆగస్టు 3 (మనోరంజని తెలుగు టైమ్స్):** శాంతినగర్ కాలనీ 9వ వార్డులో నిర్వహించిన ఎస్ఐఆర్ సర్వే చివరి దశలో బీఎల్ఏలు, బీఎల్ఓలు కాలనీవాసులతో కలిసి వార్డు సభ నిర్వహించి మరణించిన వారు, అందుబాటులో లేని వారి వివరాలను సేకరించి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ మాట్లాడుతూ, సర్వే ప్రారంభం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన బీఎల్ఏలు, బీఎల్ఓలకు ఘన సన్మానం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈనెల 5న తై బజార్ వేలం



**అమ్రాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ వేలం పాటలు ఆగస్టు 5న నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు రూ.20 వేల డిపాజిట్లు స్వీకరించి, ఉదయం 11:30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట జరగనుంది. అత్యధిక ధరకు పాట పాడిన వారు మిగిలిన మొత్తాన్ని నాలుగు నెలల్లోపు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని సర్పంచి చిగుర్ల కోటయ్య, కార్యదర్శి శివ సంయుక్త ప్రకటనలో తెలిపారు. అర్హత గల గ్రామ ప్రజలు అవసరమైన పత్రాలతో నిర్దిష్ట సమయానికి హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

# శిశువు పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలి - సాయి భవాని



**హుస్నాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ తల్లీపాల వారోత్సవాల సందర్భంగా కోహెడ మండలం వింజపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం జరిగింది. సూపర్‌వైజర్ సాయి భవాని మాట్లాడుతూ, శిశువు పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. సాధారణ ప్రసవం ప్రాధాన్యతను వివరించి, గర్భిణీలు, బాలింతలు ప్రతి శుక్రవారం జరిగే సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యతో పాటు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు జరుగుతున్నాయని, షుగర్ బోర్డుల ద్వారా అధిక చక్కెర వినియోగం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నాడి శ్రీజా--జీవన్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ సునీత, అంజవ్వ, కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా పసెడ్ల రమేష్ నియామకం



**సుల్తానాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కనుకుల గ్రామం మారుతీనగర్‌కు చెందిన పసెడ్ల రమేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ప్రధాన కార్యదర్శి కన్నా రమేష్, ఉపాధ్యక్షుడు కస్తూరి లక్ష్మారెడ్డి, సభ్యుడు మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అసంపల్లి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు విజ్ఞన్ రావు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పసెడ్ల రమేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలో వాలీబాల్ క్రీడాభివృద్ధికి, గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను
వెలికితీసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆకుతోటపల్లి క్వారీలపై మళ్లీ రగిలిన నిరసన

**- అదనపు కలెక్టర్‌కు మరోసారి వినతి..**
**- సమగ్ర విచారణ జరిపి అనుమతులు రద్దు చేయాలని గ్రామస్థుల డిమాండ్**



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 302, 304లో ప్రతిపాదిత క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటుపై గ్రామస్థుల నిరసన మరింత ఉధృతమైంది. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా అనుమతుల ప్రక్రియ కొనసాగుతుందంటూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి కు మరోసారి కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయవద్దని కోరారు. జూలై 31న నిర్వహించిన సంయుక్త తనిఖీలో గ్రామ ప్రజల అభిప్రాయాలు పూర్తిస్థాయిలో నమోదు కాలేదని, మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) తనిఖీలో పాల్గొనకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపాదిత క్వారీలకు సమీపంలో ప్రభుత్వ పాఠశాల, సుమారు 800 మీటర్ల దూరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండటంతో బ్లాస్టింగ్, ధూళి, శబ్ద కాలుష్యం కారణంగా విద్యార్థులు, రోగులు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. అదేవిధంగా భారీ లారీల రాకపోకలతో రోడ్డు ప్రమాదాలు పెరగడమే కాకుండా గ్రామంలో కాలుష్య సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల అభ్యంతరాలు, పర్యావరణ ప్రభావం, ప్రజారోగ్య అంశాలపై అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు. గ్రామస్థుల వినతిపై స్పందించిన అదనపు కలెక్టర్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో నేరుగా మాట్లాడి పూర్తి వివరాలు కోరినట్లు తెలిసింది. రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ, కాలుష్య నియంత్రణ మండలి, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ




**మిర్యాలగూడ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మూడునెలలు గడిచినా లెక్చరర్లు లేకపోవడం వల్ల విద్యార్థుల చదువు తీవ్రంగా దెబ్బతింటోందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండిపడింది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యా బోధన చెలగాటమవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ, "కళాశాల ప్రారంభమై మూడు నెలలు గడిచినా అనేక సబ్జెక్టులకు లెక్చరర్లను నియమి ంచకపోవడం దురదృష్టకరం. బధిర విద్యార్థులకు అవసరమైన బోధనా సిబ్బంది లేకపోవడం, ఉర్దూ మీడియం విద్యార్థులకు సివిక్స్, పారామెడికల్, ఒకేషనల్ కోర్సులకు లెక్చరర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని తెలిపారు. అధ్యాపకుల కొరతతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్, ఫ్యాన్లు వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడం, ఉక్కపోత మధ్య తరగతి గదుల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శి ంచారు. ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే కళాశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ ్యులు మూడవత్ జగన్, వీరన్న, ఝాన్సీ, నాయకులు శివమణి, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాసు సీతమ్మకు ఘన నివాళులు అర్పించిన పత్య నాయక్

**- లింగరావుపల్లిలో అంతిమ నివాళులు.. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి**



**ఆమనగల్లు, ఆగస్ట్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కాసు సీతమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్యనాయక్ సోమవారం వారి స్వగ్రామమైన లింగరావుపల్లికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాసు శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాసు సీతమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొని కాసు సీతమ్మ గారికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఖాదర్ ఖాద్రి కుటుంబానికి ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాదర్ ఖాద్రి మాతృమూర్తి సోమవారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే ఖాదర్ ఖాద్రి నివాసానికి చేరుకుని మృతురాలి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖాదర్ ఖాద్రి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ తీరని లోటును తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, దోకూరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ అలీమ్, దేవరశెట్టి మహేష్, కొండల్ రెడ్డి, కుమార్ గౌడ్, ఫిరోజ్, శివ తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత భాగస్వామ్యం కావాలి

**- ఎస్ఐ సంతోష్ రెడ్డి**



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యువత, విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమనగల్ నూతన ఎస్సై సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు యువజన సంఘాలు, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం కల్పించడం అభినందనీయమని పేర్కొంటూ, విద్య, సేవ, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగాలని సూచించారు. పోలీసు-ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు వస్పుల సురేష్, ప్రధాన కార్యదర్శి మీసాల రమేష్, జాయింట్ సెక్రటరీ ఎండి అప్సర్, కల్చరల్ ఆక్టివిటీస్ అధ్యక్షుడు వస్పుల ప్రభుశంకర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి లండన్ శివతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 118 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచిన శాఖలపై జరిమానా విధించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా స్థాయిలో స్వీకరించిన అర్జీలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ రూపొందించిన నషా ముక్తి భారత్ అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించాలి

**- కలెక్టర్ కె. హైమావతి**



**సిద్దిపేట, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూను కచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగదాంపల్లి శివారులోని తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అన్నం, పప్పు, కూర, రసం, పెరుగు నాణ్యతను పరిశీలించిన ఆమె పప్పు పలుచగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి వంటకం నాణ్యతతో, రుచికరంగా ఉండేలా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం సాయంత్రం భోజనంలో గుడ్డు, నెయ్యి తప్పనిసరిగా అందించాలని సూచించారు. స్టోర్‌రూమ్‌లో కూరగాయలు, బియ్యం, వంట దినుసుల నిల్వలను పరిశీలించి, అందుబాటులో ఉన్న కూరగాయలతో పాటు చట్నీ కూడా తయారు చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని బిజెపి నిరసన



**జమ్మికుంట, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిరసన కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యువ మోర్చ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని కోరారు. తరువాత గాంధీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, అడువాల శ్రీధర్, శ్రీవర్తి ప్రవీణ్, గట్టు సాయిరాం, ప్రణీత్, పసునూటి శివ, పనికారి రమేష్, పొడెటి అనిల్, సిరియాల విజయ్, కొలకాని అరవింద్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పడకల్ గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో తలకొండపల్లి నుండి రావిచెడ్ వరకు, పెద్దూర్ తండా నుండి పడకల్ వరకు బీటీ రోడ్లు నిర్మించాలని, ఐరన్ ఎలక్ట్రికల్ పోల్స్ తొలగించి సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో వెటర్నరీ డాక్టర్లు నియమించాలని, అదేవిధంగా సీసీ రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మిషన్ భగీరథ ఎఇ. అనూష హఠాన్మరణం

**రంగారెడ్డి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం మిషన్ భగీరథ సహాయక ఇంజనీర్ అనూష (33) హఠాన్మరణం చెందారు. వనస్థలిపురంలోని వారి ఇంట్లో తీవ్రమైన గుండెపోటుతో కుప్పకూలిన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. నగరంలోని కామినేని ఆసుపత్రిలో రెండు రోజులపాటు చికిత్స పొందినప్పటికీ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. మిషన్ భగీరథ ప్రాజెక్టులో ఇబ్రహీంపట్నం పరిధిలో బాధ్యతలు నిర్వహిస్తూ, అబ్దుల్లాపూర్‌మెట్ అదనపు బాధ్యతలు కూడా చేపట్టిన ఆమె చిన్న వయసులోనే మంచి అధికారిణిగా గుర్తింపు పొందారు. అనూషకు భర్త, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. "మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభం నుండి ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఆమె ఎంతో కష్టపడి పనిచేశారు. ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుండేవారు" అని వారు గుర్తుచేశారు. ఎఇ అనూష మరణంతో ఇబ్రహీంపట్నం ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో సోమవారం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో, దివ్య మంగళ శాసనములతో జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను. సమాజంలో మానవీయ విలువలు పెంపొందాలి. పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యతతో ప్రజలు ముందుకు సాగాలి. ఇలాంటి మహాయాగాలు దేశానికి, రాష్ట్రానికి, సమాజానికి శుభఫలితాలను అందిస్తాయి" అని పేర్కొన్నారు. తరువాత యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామీజీ ఆశీస్సులు స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలత కలగాలని ఆయన ప్రార్థించారు.

# లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జైపాల్ యాదవ్



**వెల్దండ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలంలోని రాఘయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి, "కష్టకాలంలో ధైర్యంగా ఉండాలి. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ విజితా రెడ్డి, బర్కం గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చంద్రయ్య మాతృమూర్తి పోచమ్మ మృతి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎర్రుపుల చంద్రయ్య మాతృమూర్తి ఎర్రుపుల పోచమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోచమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎర్రుపుల పోచమ్మ మృతి ఇబ్రహీంపట్నం ప్రాంతానికి పెద్ద నష్టం. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. అంత్యక్రియల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ ఇందిర, మాజీ వైస్ ఎంపీపీలు నర్సింగ్ వెంకటేష్ గౌడ్, దన్నె బాషయ్య, సర్పంచ్ వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీ సుకన్య, మాజీ సర్పంచ్ నాగరాజు గౌడ్, బియ్యాని జ్ఞానేశ్వర్, బుస్సు పుల్లారెడ్డి, జెర్కోని రాజు, దండేటికార్ రవి, పల్లె జంగారెడ్డి, రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు అండగా ఎగిరిశెట్టి సత్యం

**- ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత**



**అమనగల్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమనగల్ మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అమనగల్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు, శెట్టిపల్లి మాజీ సర్పంచ్, యువ నాయకుడు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. జగన్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన సామాజిక బాధ్యతలో భాగంగా జగన్ వైద్య చికిత్సకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్లిష్ట సమయంలో అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న ఎగిరిశెట్టి సత్యంను స్థానికులు అభినందించారు. జగన్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని పలువురు నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు

# కళాకారుడు అవినాష్‌ను అభినందించిన ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లును సోమవారం తలకొండపల్లి మండలం బల్జులపల్లి తండాకు చెందిన యువ కళాకారుడు అవినాష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాను స్వయంగా రూపొందించిన అందమైన చిత్రపటాన్ని ఎస్‌హెచ్‌ఓకు అందజేసి సత్కరించారు. చిత్రపటాన్ని పరిశీలించిన ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు అవినాష్ కళా నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, తన ప్రతిభతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత తమ ప్రతిభను సృజనాత్మక రంగాల్లో ప్రదర్శిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కళలను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందు రాథోడ్ పాల్గొన్నారు.

# హ్యాండ్‌బోర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**సుల్తానాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ పట్టణంలోని 8వ వార్డు ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా రెండు హ్యాండ్‌బోర్లను ఏర్పాటు చేసి సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులను కల్పించడం మున్సిపాలిటీ ప్రాధాన్యత అని, సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, స్థానిక కౌన్సిలర్ చింతల రాజు, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, ఈర్ల శేఖర్, కందుకూరి సమత కూమర్, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరయ్య, అమీర్ శెట్టి, శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, గాదాసు రవీందర్, చిలుక రాజేశం, వార్డు నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో గొట్టం మల్లయ్య జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్, దర్గా వీధి ఉర్దూ పాఠశాలకు రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు అందజేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టారు. అనంతరం మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఒక పూట మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, దివ్యాంగులకు ప్రేమతో భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గొట్టం మల్లయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కుటుంబ సభ్యులు సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, సతీమణి, కుమారుడు--కోడలు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతిశాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# గ్రామసభలో కీలక తీర్మానాలు



**హుస్నాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అలువాల శంకర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 20 శాతం ప్రజల భాగస్వామ్యం, 80 శాతం బాలవికాస్ సంస్థ సహకారంతో ఆర్.ఓ. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. గ్రామంలోని 600కు పైగా పాడి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పశువైద్య ఆసుపత్రి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు పంచాయతీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని, అనుమతి లేకుండా ఎవరైనా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామసభ స్పష్టం చేసింది. సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ఉల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొల రజిత, కానవేని రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వీఓ శ్రీలత, పద్మ, శారద, జమున, లక్ష్మణ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. ఈనెల 7 వరకు జరగనున్న వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశ్విని తానాజీ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల అవసరాన్ని వివరించాలని, శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి గర్భిణీలు, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలని తెలియజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యం వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23వ రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల నిరసన



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాలను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగుల ఆందోళన 23వ రోజుకు చేరింది.సూపరింటెండింగ్ ఇంజనీర్ టీజీ ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, అనంతరం ప్రాంగణంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా, ఖాళీగా ఉన్న అన్ని క్యాడర్లలో పోస్టులను భర్తీ చేయాలని, పీఆర్‌సీ కోసం కమిటీ వేయాలని, ఉద్యోగుల 14 డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు రమణారావు, మహేందర్ రావు, శ్రీనివాస్, రంగు వెంకటనారాయణ, నిఖిల్, యుగంధర్, రాచకొండ శ్రీనివాస్, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన న్యాయవాదుల ఆటల పోటీలు



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులకు నిర్వహిస్తున్న ఆటల పోటీలలో భాగంగా క్యారం పోటీలను సోమవారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎస్. శివకుమార్, మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, స్పోర్ట్స్--కల్చరల్ కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం వరకు క్యారం, ప్లేయింగ్ కార్డ్స్, క్విజ్, చెస్, సాంగ్స్, డాన్స్, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో విజేతలకు స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. కిరణ్ కుమార్, క్యారం పోటీల ఇంచార్జ్ అర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రచార యాత్ర విజయవంతం చేయాలి - పంజాల శ్రీనివాస్




**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రచార యాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి పాలనలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులకు కనీస మద్దతు ధర హామీ లేకపోవడం, విద్య--వైద్యం కార్పొరేట్ ఆధీనంలోకి వెళ్లడం వంటి సమస్యలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని పేర్కొన్నారు.సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు "బద్లావ్ జరూరీ హై -- మార్పు కావాలి" నినాదంతో ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా నాయకులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య, మండల కార్యదర్శులు బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, చొక్కల్ల శ్రీశైలం, లంకదాసరి కల్యాణ్, ఎస్.కే. మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ స్లాబ్ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్‌లోని కాశ్మీర్ గడ్డలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ స్లాబ్ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల స్థానికులు శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కొత్త హాల్ నిర్మాణం ద్వారా ఆ సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలు తమ కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రవ ంలో అధికారులు ఓంప్రకాష్, గట్టుస్వామి, ఖాలీద్‌తో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంగనవాడీ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగనవాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ ఎం. సుగుణ తెలిపారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మాత్రమే దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ అర్హత కలిగిన మహిళలు మాత్రమే అర్హులు. అభ్యర్థి సంబంధిత గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో స్థానికురాలు అయి ఉండాలి. 01.07.2026 నాటికి 18--35 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన మహిళలు అర్హులని తెలిపారు.ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి. సైదాపూర్ మండలంలో 6, వీణవంకలో 1, జమ్మికుంటలో 5, ఇల్లందకుంటలో 1, హుజురాబాద్ మండలంలో 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఎంపిక ప్రక్రియ, రిజర్వేషన్ తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## శాతవాహన విశ్వవిద్యాలయానికి మరో రెండు స్వర్ణ పతకాల విరాళం



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన విశ్వవిద్యాలయానికి మరో రెండు స్వర్ణ పతకాలు లభించనున్నాయి. అమెరికా పర్యటనలో విశ్వవిద్యాలయ గౌరవ వైస్ ఛాన్సలర్ పాల్గొన్న ఏటిఏ సదస్సులో ఇద్దరు ఎన్నారైలు తమ చెరో స్వర్ణ పతకాన్ని విరాళంగా అందజేస్తామని ప్రకటించారు.న్యూయార్క్‌కు చెందిన ప్రొఫెసర్ వి. రాజశేఖర్ రెడ్డి ఒక స్వర్ణ పతకాన్ని, వాషింగ్టన్ డీసీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బి. రవీందర్ రెడ్డి మరో స్వర్ణ పతకాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఎన్నారైలు విద్యాభివృద్ధికి ముందుకు వచ్చి అందిస్తున్న ఈ సహకారం విశ్వవిద్యాలయానికి గౌరవకరమైన విషయమని, విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. విద్యా రంగ అభివృద్ధికి విదేశాల్లోని తెలుగు ప్రవాసులు చేస్తున్న సేవలు అభినందనీయమని, వారి సహకారం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులు మరింత ఉత్తేజంతో ఉన్నత లక్ష్యాలను సాధించే అవకాశాలు పెరుగుతాయని విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి భరోసాగా గోలి శ్రీనివాస్ రెడ్డి



**- రాఘుయిపల్లిలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత**

**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలం రాఘుయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లచ్చుమామ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి తన వంతు అండగా నిలిచారు. భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అంది ంచేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెల్దండ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, ఉప సర్పంచ్ కొండల్ యాదవ్, వెంకటయ్య, మెండే శ్రీను, అంజి మాస్టర్, గణేష్, అశోక్, పాపా, గిరి, మలేష్, సుదర్శన్, సురేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘంలో కొత్త కమిటీ కొలువుదీరింది



**- ఎన్నికల అధికారి రోజా చేతుల మీదుగా ఉత్తర్వుల ప్రతుల పంపిణీ**
**- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు**

**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామ గంగపుత్ర సంఘం నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నికల అధికారి రోజా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు ఎన్నికల ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, గంగపుత్ర సంఘం మాజీ అధ్యక్షుడు అంబటి రమేష్‌తో పాటు మాజీ పదాధికారులు, సంఘ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా అంబటి వెంకటేష్, కార్యదర్శిగా కాడమోని నర్సింహా, ఉపాధ్యక్షుడిగా గుంటి లింగం, కోశాధికారిగా అంబటి బిక్షపతి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా అంబటి రమేష్, అంబటి శ్రీను, అంబటి వెంకటేష్, కాడమోని సత్తయ్య, అంబటి పద్మమ్మ బాధ్యతలు చేపట్టారు. నూతన కమిటీ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. గ్రామంలోని గంగపుత్ర కుటుంబాల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, సంఘ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నూతన పాలకవర్గం సమర్థవంతమైన నాయకత్వంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

**- పోశమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవం**
**- తల్లులకు అవగాహన కల్పించిన కౌన్సిలర్ అనుష శ్రీశైలం**



**ఆమనగల్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్ పట్టణంలోని 13వ వార్డు పోశమ్మ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వార్డు కౌన్సిలర్ పుల్లారెడ్డి అనుష శ్రీశైలం మాట్లాడుతూ శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. తల్లులు మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలనే అందించాలని, అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, గర్భిణులు, బాలింతలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, హెల్త్ స్టాఫ్ కృష్ణ, హెచ్ఈఓ తిరుపతిరెడ్డి, అంగన్వాడి టీచర్ సునీత, ఆశా వర్కర్ విజయ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల సందేహాలను నివృత్తి చేసి, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో కుటుంబ సభ్యుల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని వైద్య, ఐసీడీఎస్ అధికారులు వివరించారు. కార్యక్రమం చివర్లో తల్లులకు పోషకాహారంపై సూచనలు అందజేసి, చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలని పిలుపునిచ్చారు.

## దేవరకొండలో నల్లబెల్లం--పటిక అక్రమ రవాణా పట్టివేత



**దేవరకొండ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొండామల్లేపల్లి మండలం అంబోత్ తండా పరిధిలో అక్రమంగా నల్లబెల్లం, పటిక రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ (హైదరాబాద్) బృందం సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు దేవరకొండ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రూట్ వాచ్ నిర్వహించి అక్రమ రవాణాను భగ్నం చేశారు. గతంలోనూ ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదైనప్పటికీ పద్ధతి మార్చుకోకుండా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న హాబిట్యువల్ అఫెండర్లపై నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.స్వాధీనం చేసిన సొత్తులో 2,250 కిలోల నల్లబెల్లం, 250 కిలోల పటిక, ఐడీ మద్యం 5 లీటర్లు, మూడు సెల్‌ఫోన్లు, ఒక అశోక్ లేలాండ్ ఫోర్ వీలర్ వాహనం ఉన్నాయి. ఈ మేరకు సీఓఆర్ నెం. 289/2026 కింద కేసు నమోదు చేసి, నిందితులను దేవరకొండ కోర్టు ఎదుట హాజరుపరిచారు.నిందితులను అంబోత్ తరుణ్ మరియు పత్లావత్ లాలుగా గుర్తించారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎక్సైజ్ శాఖ హెచ్చరించింది.

## శిశుగృహ పాప దత్తత



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ శిశుగృహలోని మూడు నెలల పాపను సోమవారం తమిళనాడు దంపతులకు జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి దత్తత అందించారు.ఈ సందర్భంగా పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన విధానంలోనే దత్తత తీసుకోవాలని ఆమె సూచించారు. దత్తతకు ఆసక్తి ఉన్నవారు పూర్తి సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా పరిషత్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో శిశుగృహ ఇంచార్జి అపూర్వ, జె. తిరుపతి, సంపత్, మునిగంటి రాజ్‌కుమార్, సాదినేని రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్సిసి క్యాడట్లతో ఘనంగా హరితహారం



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్సిసి క్యాడట్లు ఘనంగా హరితహారం నిర్వహించారు. చెట్లను పెంచడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చని, మొక్కలు నాటడం మాత్రమే కాక వాటిని పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ప్రతి క్యాడెట్ బాధ్యత అని వారు గుర్తు చేశారు. ఎన్సిసి క్యాడట్లు క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యతలకు ప్రతీక లుగా నిలుస్తూ పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, వి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. హరితమే మన బలం, పర్యావరణమే మన సంపద అని, దేశభక్తితో పాటు ప్రకృతి భక్తిని కూడా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.చెట్ల పెంపకం వలన అనేక వనరులు లభించి అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎఎన్ఓ సందీప్ సింగ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించిన పోలీసులు



**రామడుగు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్‌లో ప్రజా సేవ కార్యక్రమాల్లో భాగంగా ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అందజేశారు. సంటి జీవన్, కోమల రవీందర్, ఇనుగుర్తి శ్రీనివాస్, ఐలవేణి వంశీ తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడంతో ఫిర్యాదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వాటిని విజయవంతంగా ట్రేస్ చేశారు. ఒక ఫోన్ బీహార్‌లో, మరొకటి మహారాష్ట్రలో, ఇంకొకటి హైదరాబాద్‌లో, మరోటి ఖమ్మంలో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.తరువాత సంబంధిత యజమానులకు మొబైల్ ఫోన్లను అందజేసి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. ప్రజలు తమ మొబైల్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎస్ఐ రాజు సూచించారు. పోర్టల్ నిర్వహణలో సహకరించిన ఆపరేటర్ సల్మాన్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా గీతాంజలి హై స్కూల్‌లో బోనాల సంబరాలు



**పెద్దపల్లి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో గీతాంజలి హై స్కూల్‌లో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.సంప్రదాయ పద్ధతిలో బోనం తయారు చేసి మహంకాళి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థులు మహంకాళి అమ్మవారి, పోతరాజు వేషధారణలో అలరించి అందరి ప్రశంసలు పొందారు. అనంతరం పాఠశాల నుంచి స్థానిక శాంతినగర్ హనుమాన్ దేవాలయం వరకు డప్పు చప్పుళ్ల నడుమ బోనాల ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ రేపాల రోహిత్, రేపాల వర్షా, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో పండుగలు, సంస్కృతి, ఆచారాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపింది.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్



**పెద్దపల్లి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి కంచి షాపింగ్ మాల్‌లో కొనుగోలు చేసిన పెళ్లి సామాను ఉన్న బ్యాగ్‌ను ప్రయాణికులు ఆటోలో మరిచి బస్ స్టాండ్ వద్ద దిగి వెళ్ళిపోయారు. కొద్దిసేపటికి ఆటో డ్రైవర్ సత్యం బ్యాగ్‌ను గుర్తించి పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సమాచారం అందించాడు. పోలీసులు ప్రయాణికులను గుర్తించి సుమారు రూ.20 వేల విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌ను వారికి తిరిగి అందజేశారు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ సత్యంను ఎస్ఐ నరేష్ అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ



**హుస్నాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 18వ వార్డులో శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వరంగల్ సహకారంతో కౌన్సిలర్ వాలా సుప్రజా నవీన్ రావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోలేని వారికి మరింత ఉపయుక్తమని వార్డు ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ మంచి కార్యక్రమం నిర్వహించిన కౌన్సిలర్ వాలా సుప్రజా నవీన్ రావు, శరత్ ఐమాక్స్ హాస్పిటల్ వైద్య సిబ్బందికి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జేరుపోతుల సదానందం, వైద్య సిబ్బంది, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నీట్ రద్దు చేసి రాష్ట్రాలకే వైద్య ప్రవేశాల హక్కు ఇవ్వాలి

**– ఆమనగల్‌లో దక్షిణాది జేఏసీ నాయకుల డిమాండ్**
**– కోచింగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపు**



**ఆమనగల్లు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశవ్యాప్తంగా వివాదాలకు దారితీసిన నీట్ (నీట్) పరీక్షను వెంటనే రద్దు చేసి, వైద్య విద్య ప్రవేశాల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆమనగల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు బోయ శంకర్, అంబేద్కర్ సంఘం నాయకులు శంకర్, పురుషోత్తం మాట్లాడారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం మాత్రమే పరిష్కారం కాదని, నీట్ పరీక్షా విధానాన్ని పూర్తిగా రద్దు చేసి రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని గౌరవించాలని కోరారు. ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో రాష్ట్రాలకు పూర్తి అధికారం కల్పించి, ఇంటర్మీడియట్‌లో సాధించిన ప్రతిభ ఆధారంగా గతంలో అమలైన ప్రవేశ విధానాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దీంతో కోచింగ్ సెంటర్ల మాఫియా ప్రభావం తగ్గడంతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై పడుతున్న భారీ ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. కోచింగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యార్థుల ఆత్మహత్యలు, విద్యా అసమానతలకు అడ్డుకట్ట పడుతుందని జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థి, సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు దీర్ఘ కాలిక అధిక ఆదాయం

**–ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ ఆగష్టు 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** చింతపల్లి మండలంలోనల్లగొండ జిల్లా ఉద్యానవన (హార్టికల్చర్) శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం గడియ గౌరారం ఎక్స్ రోడ్ వద్ద రైతు అల్వాల యాదయ్య పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆయిల్ ఫామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తోందన్నారు. వంటనూనెల దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడంతో పాటు రైతులకు స్థిరమైన, అధిక ఆదాయాన్ని అందించే పంటగా ఆయిల్ ఫామ్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలం పాటు నిరంతర ఆదాయం లభిస్తుందని, మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. నాణ్యమైన మొక్కల పంపిణీ, సాంకేతిక సలహాలు, సాగు నిర్వహణలో అవసరమైన మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. నీటి వనరులు ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపితే భవిష్యత్తులో ఆర్థికంగా మరింత బలపడతారని ఎమ్మెల్యే సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూనే, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో కూడా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ అవకాశాలు ఉన్న ప్రత్యామ్నాయ పంటలను కూడా రైతులు సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ పాఠశాల పై జిల్లా అధికారులకు ప్రజా, విద్యార్థి సంఘాల ఉమ్మడి ఫిర్యాదు

**దేవరకొండ ఆగష్టు 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కొండమల్లేపల్లి ఎస్ పి ఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణ) హైస్కూల్ అక్రమాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి మరియు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు అందరూ కలిసి సోమవారం ఉమ్మడిగా ఫిర్యాదు ప్రతులు సమర్పించారు.రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నేతృత్వంలో టిఎన్ఎస్ఎఫ్, వైఎస్సార్ ఎస్ యు, ఎస్ ఎచ్ పి ఎస్ తదితర ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు బృందంగా వెళ్లి, పాఠశాల యాజమాన్యం సాగిస్తున్న తీవ్రమైన చట్టపరమైన ఉల్లంఘనలపై అధికారులకు స్పష్టమైన ఆధారాలతో వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్ టి ఐ ఎస్ ఎస్ ఫౌండర్ ఒ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, టి ఎన్ ఎస్ ఎఫ్ దేవరకొండ ఇన్‌చార్జ్ జార్పుల జగన్ నాయక్, వై ఎస్ ఆర్ ఎస్ యుజిల్లా అధ్యక్షుడు ఎండి. సిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. రమేష్ నాయక్ మాట్లాడారు. ఆర్ జె డి ఎస్ ఈ హైదరాబాద్ ప్రొసీడింగ్స్ ప్రకారం ఎస్.పి ఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణ) అనే పేరును వాడటానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు



ఉన్నప్పటికీ యాజమాన్యం కోర్టు, విద్యాశాఖ ఉత్తర్వులను దిక్కరిస్తోంది. విద్యాశాఖ నిబంధనలు (జివో1) ప్రకారం పేరు మార్పు అధికారికంగా సాంక్షన్‌అయ్యే వరకు ఈ పాఠశాలలో తరగతులు నిర్వహించడం లేదా నూతన అడ్మిషన్లు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధం" అని వారు స్పష్టం చేశారు.

అధికారులకు సమర్పించిన ప్రధాన డిమాండ్లు:

అడ్మిషన్లు, పాఠశాల నిర్వహణ నిలిపివేత: ఆర్జెడిఎస్యు ఉత్తర్వుల ప్రకారం అనుమతులు వచ్చే వరకు కొండమల్లేపల్లి బ్రాంచ్‌లో అన్ని రకాల తరగతులు, అడ్మిషన్లను తక్షణమే నిలిపివేయాలి.

అక్రమ హాస్టల్ సీలింగ్: ఎలాంటి ఫైర్ సేఫ్టీ, బాలల సంక్షేమ శాఖ లేదా విద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ హాస్టల్‌ను వెంటనే సీల్ చేసి విద్యార్థుల భద్రతను కాపాడాలి.ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణం -- చట్టపరమైన చర్యలు: పాఠశాల భవనాలు స్థానిక చెరువు (ఫుల్ ట్యాంక్ లెవెల్) / బఫర్ జోన్ పరిధిలో ఉండటం వాల్టచట్టానికి విరుద్ధమని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చిన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించాలి.

'ఎస్ పి ఆర్ బోర్డుల తొలగింపు ఒ దేవరకొండ రోడ్డు బ్రాంచ్‌పై విచారణ: అనుమతి లేని ఎస్ పి ఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణ) బోర్డులను వెంటనే తొలగించాలని, అదేవిధంగా నల్గొండ దేవరకొండ రోడ్డు బ్రాంచ్‌లో జరుగుతున్న ఉల్లంఘనలపై కూడా విచారణ జరిపించాలని కోరారు.

అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# పరిపూర్ణమైన విశ్వశాంతి మహాయాగం

**కల్వకుర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో 16 రోజులపాటు నిర్వహించిన 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవోపేతంగా ముగిసింది. విష్ణు పంచాయతనం, ఆవిత చండి, అతిరుద్ర యాగాలతో ప్రాంతమంతా భక్తి పారవశ్యం నిండిపోయింది. రుత్వికుల వేదఘోష కల్వకుర్తి పట్టణమంతా మారుమ్రోగి, ఉదయం నుంచి సాయంత్రం వరకు వేదమంత్రోచ్ఛారణలు పట్టణాన్ని పావనం చేశాయి. సోమవారం చివరి రోజు ఉదయం శాంతి హోమాలు, గోపూజ విశేష కార్యక్రమాలు నిర్వహించగా, మధ్యాహ్నం మహా పూర్ణాహుతి, గురుపూజ, అవబృద్ స్నానం ఆచరించారు. సాయంత్రం ఉత్సాహంగా శ్రీకృష్ణ ఉట్టి కొట్టు కార్యక్రమం జరిపి, రాత్రి శ్రీ రాధాకృష్ణ శాంతి కళ్యాణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 16 రోజులపాటు వేదమంత్రాలు పట్టించిన రుత్వికులను ఘనంగా సత్కరించారు. ముగింపు సభలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సంప్రదాయాలను గౌరవించి ధర్మబద్ధంగా జీవించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరి పూజల్లో పాల్గొన్నారు. యాగ నిర్వాహకులు స్వామీజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఖడ్గం బహుకరించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు యాగానికి విచ్చేశారు. మిత్రులందరికీ యాగ కమిటీ ఘనంగా సత్కారం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్ శాంతి హోమంలో పాల్గొన్నారు. యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, కొండూరు గోవర్ధన్, బీచని బాలకృష్ణ, చిగుళ్లపల్లి సతీష్, పోలా సురేందర్, మాచి పెద్ది రామస్వామి,





జూలూరు ప్రకాష్, కల్మిచర్ల గోపాల్, అశోక్, మురళి, పెద్దయ్య, జంగయ్య గౌడు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో సీత్ల పండుగ శోభ



**మర్రిగూడ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండలంలోని భీమ్లా నాయక్ తండాలో సోమవారం సీత్ల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఏడుగురు కులదేవతలకు జొన్నలు, కంది, గుగ్గిళ్లు నైవేద్యంగా సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో తండా యువత చేసిన సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. గ్రామం ఆధ్యాత్మిక-- సాంస్కృతిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ లక్ష్మణ్ నాయక్, కుల పెద్దలు ఆంగోతు విజయ్, బిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 56 ఫిర్యాదులు



**నాగర్‌కర్నూలు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈసారి మొత్తం 56 వినతిపత్రాలు అందాయని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, ఒక్కో అర్జీదారుడి సమస్యను ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హత మేరకు న్యాయం జరిగేలా చూడాలి" అని స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజావాణిలో అందిన అర్జీలపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి, పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అదనంగా, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వం నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో ఆగస్టు 6 నుంచి ఫర్టిలైజర్ యాప్ అమలు



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అడవిదేవులపల్లి మండలంలో రైతులకు ఎరువుల బుకింగ్ సౌకర్యం కల్పించేందుకు సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ఆగస్టు 6 నుంచి అమల్లోకి రానుందని వ్యవసాయ విస్తరణ అధికారి గుర్రం సరిత తెలిపారు. యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల పంపిణీ ఇకపై ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ఆధారంగా మాత్రమే జరగనుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలంటే రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసి ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు. మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఎరువులు పొందేటప్పుడు రైతులు తమ ఫార్మర్ ఐడీని చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయని రైతులు ఆగస్టు 6వ తేదీకి ముందే తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని, ఇందుకోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మీసేవ/సీఎస్సీ సెంటర్లు సంప్రదించవచ్చని గుర్రం సరిత వివరించారు.

## బాలల హక్కులను కాపాడాలి ఎలిగేడు గ్రామసభలు



**ఎలిగేడు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిన్నారులు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ఆనందంగా బాల్యాన్ని గడపాలని, వారి బాలల హక్కులను కాపాడాలని సర్పంచులు మద్దెల రమాదేవి--సంపత్, పల్లెర్ల వెంకటేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవుపల్లి, నర్సాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం బాలల గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, "ఆరు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో నమోదు చేయాలి. విద్య ద్వారానే పిల్లలకు మానసిక, శారీరక, నైతిక వికాసం లభిస్తుంది" అని పేర్కొన్నారు. గ్రామసభల్లో బాలల హక్కులు, విద్యా ప్రాముఖ్యత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, బాలల సంక్షేమం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు బొడిగే శివకృష్ణ గౌడ్, రవీందర్, హెచ్ఎంలు వేణు, పంచాయతీ కార్యదర్శులు అశోక్, లలిత, అంగన్వాడీ టీచర్లు ఓదేశ్వరి, సూర్యకళ, హేమలత, వార్డు సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తానా మహాసభల్లో ఇల్లంద వాసి గొడిశాల శ్యాంప్రసాద్



**వర్ధన్నపేట, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికాలో తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు వేదికగా నిలుస్తున్న 19వ తానా మహాసభలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక మహాసభలకు ఇల్లంద గ్రామ వాస్తవ్యులు గొడిశాల శ్యాంప్రసాద్ హాజరై వివిధ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రపంచ నలుమూలల నుంచి తరలివచ్చిన తెలుగు ప్రముఖులు, ప్రవాస భారతీయులతో కలిసి ఆయన సమావేశాల్లో పాల్గొని తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధి, భావితరాలకు తెలుగు సంప్రదాయాలను చేరవేసే అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

తానా మహాసభల్లో ప్రముఖుల ప్రసంగాలు, యువజన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు భాష, సంస్కృతి, కళలు, సంప్రదాయాల పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిగాయి.

ఇల్లంద గ్రామానికి చెందిన గొడిశాల శ్యాంప్రసాద్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న తానా మహాసభలకు హాజరై వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం గ్రామ ప్రజలకు గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
RNI - TELTEL/2023/87644
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఆగస్టు 04, 2026


## ఘనంగా జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం



**కల్వకుర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. రసాయన శాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుకను ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీపాద శార్వాణి అధ్యక్షతన, కెమిస్ట్రీ అధ్యాపకుడు డాక్టర్ బారోతు రాజు ఆధ్వర్యంలో జరిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "భారత రసాయన శాస్త్ర పితామహుడిగా పేరు పొందిన రే జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. వైద్య, వ్యవసాయ, పర్యావరణ, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాలతో ముడిపడి ఉన్న రసాయన శాస్త్రం మానవ జీవితానికి అత్యంత కీలకం" అని వివరించారు. విద్యార్థులకు మానవ జీవితం -- రసాయన శాస్త్రం అనే అంశంపై శాస్త్రీయ విషయాలను తెలియజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, చంద్రప్రకాష్ రావు, అధ్యాపక--అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల వాతావరణం శాస్త్రీయ చైతన్యంతో కళకళలాడింది.

## విశ్వశాంతి మహాయాగానికి జూలూరి బాలస్వామి విరాళం



**కల్వకుర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో 16 రోజులుగా జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంకు ఆర్థిక సహకారం అందించాలని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ సూచన మేరకు సోమవారం వెల్దండ బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జూలూరి బాలస్వామి తన వంతు సహాయంగా యాగ కమిటీ సభ్యులకు ?51,000 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచ శాంతి కోసం స్వామీజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బృహత్తర యాగానికి విరాళం అందజేయడం నా భక్తి భావాన్ని చాటుకోవడం. ప్రజలంతా ఆధ్యాత్మికత, దైవచింతన, సనాతన ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.యాగ కమిటీ సభ్యులు జూలూరి రమేష్ బాబు, తాలూకా రైస్ అసోసియేషన్ అధ్యక్షుడు బీచని బాలకృష్ణ, మాచిపెద్ది రామస్వామి, గోవిందు కృష్ణయ్య, మాచిపెద్ది అశోక్, గందె రవి, అప్పాయిపల్లి శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పై డోర్ టు డోర్ ప్రచారం



**నందికొట్కూరు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం కృష్ణరావుపేట గ్రామంలో రెండేళ్ల సంక్షేమ--అభివృద్ధి సూపర్ సిక్స్ పథకాల అమలుపై డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో శాసనసభ్యుడు గిత్త జయసూర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త ప్రజలతో మమేకమై, కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. "ప్రజల ఆశీర్వాదం, విశ్వాసంతో కృష్ణరావుపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాములపాడు మండల కూటమి నాయకులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. గ్రామం అభివృద్ధి పట్ల ప్రజల్లో ఉత్సాహం కనిపించింది.

## నంద్యాల చెన్నై రైలు అనుసంధానం పై లోక్‌సభలో చర్చ




**నంద్యాల, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లో క్సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల--చెన్నై మధ్య ప్రత్యక్ష రైలు సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు.నంద్యాల, మార్కాపురం ప్రాంతాల ప్రజలు చెన్నైతో మెరుగైన రైలు అనుసంధానం కోరుతూ ప్రభుత్వానికి వినతులు అందజేశారని, ఆ వినతులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ శబరి లోక్‌సభలో ప్రశ్నించారు. "నంద్యాల--కడప--తిరుపతి మీదుగా చెన్నై రైలు ప్రయాణం మా ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు కూడా ఎంతో ఉపయోగకరం అవుతుంది" అని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రశ్నకు సమాధానంగా రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం నంద్యాల--మార్కాపురం రోడ్ స్టేషన్లు 18 రైలు సర్వీసుల ద్వారా విజయవాడకు అనుసంధానించబడి ఉన్నాయని, అక్కడి నుండి 158 రైలు సర్వీసుల ద్వారా చెన్నైకి అనుసంధానం ఉందని తెలిపారు. నంద్యాల--మార్కాపురం రోడ్--విజయవాడ సెక్టార్, విజయవాడ--చెన్నై సెక్టార్‌లకు సేవలు అందిస్తున్న రైళ్ల జాబితాలు ఉన్నాయని వివరించారు.

## దామగట్లలో ఇంటింటికి టిడిపి



**నందికొట్కూరు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు మరియు అభివృద్ధి--సంక్షేమ పథకాలపై ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే, ప్రజాభివృద్ధి కోసమే పాలన చేస్తోంది. సంక్షేమ పథకాల పంపిణీ పార్టీలకతీతంగా అందించబడింది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని చెప్పాలి" అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను తెలియజేశారు. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదంతో దామగట్ల గ్రామం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకుడు తిప్పారెడ్డి, టిడిపి ఇన్‌చార్జి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో టిడిపి ప్రచారం ఉత్సాహంగా సాగింది.

## బన్నూరులో "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమం

**నందికొట్కూరు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం బన్నూరు గ్రామంలో రైతుల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన రీ--సర్వే 2.0 కార్యక్రమం కింద నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు గిత్త జయసూర్య మాట్లాడుతూ, "నూతన పట్టాదారు పాసుపుస్తకాలతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది" అని పేర్కొన్నారు.ప్రభుత్వ రాజ్యముద్రతో జారీ చేసిన పాసుపుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పెట్టుబడులు సులభంగా లభిస్తాయని తెలిపారు. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పాసుపుస్తకాలను తయారు చేసినట్లు వెల్లడించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల హక్కులను కాపాడేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, గ్రామ నాయకులు



రమణారెడ్డి, సోఫి సాహెబ్, సర్వోత్తమరెడ్డి, రవీంద్రబాబు, మండల నాయకులు, రైతులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## మాల్‌లో జగన్నాథ రథయాత్ర వైభవం







**నల్లగొండ జిల్లా, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**గోడుకొండ్ల, మాల్ వీటీ నగర్‌లో పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర ఘనంగా నిర్వహించారు. భక్తులంతా అంగరంగ వైభవంగా జరుపుకునే ఈ మహోత్సవం, సాక్షాత్తు శ్రీకృష్ణుడి ప్రతిరూపమైన జగన్నాథ స్వామి, బలభద్ర, సుభద్రలతో కలిసి ఆలయం నుంచి బయలుదేరి భక్తులను అనుగ్రహించే దివ్య సందర్భంగా నిలిచింది.చింతపల్లి మండలం గోడుకొండ్ల వేణుగోపాల స్వామి ఆలయం నుండి ప్రారంభమైన రథయాత్ర, వీటీ నగర్ మాల్ యూనియన్ బ్యాంక్ వరకు సాగింది. "హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే, హరే రామ హరే రామ రామ రామ హరే హరే" అనే మహామంత్రాన్ని జపిస్తూ భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాల్‌లోని ఊరే యాదయ్య గార్డెన్ హాల్లో ప్రత్యేక సభ జరిగింది. ఇందులో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, గోడుకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, మాల్ సర్పంచ్ బెల్లి అశోక్, అలాగే పూరే లక్ష్మణ్ గుప్త, కనిగిరి గోవర్ధన్ గుప్త, తడకమళ్ల లక్ష్మణ్ గుప్త, గోవింద్ రాజు, రాజేష్ సాగర్ పాల్గొన్నారు.ఇస్కాన్ ప్రతినిధులు విష్ణు స్వామి దాసు, రామ్ లక్ష్మణ్ దాసు, డాక్టర్ రమణ మాట్లాడుతూ, "జగన్నాథుని రథయాత్ర భగవంతుని నామాన్ని, ప్రేమను ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేస్తూ సామాజిక ఐక్యతను పెంపొందిస్తోంది. భగవద్గీత 89 భాషల్లో అనువదించబడింది, ఇది భారతదేశానికి గర్వకారణం. పిల్లలకు చిన్నప్పటి నుంచే భారతీయ సంస్కృతి గురించి తెలియజేయాలి" అని సూచించారు.సర్పంచులు కాశగోని వెంకటయ్య, బెల్లి అశోక్, పూరే లక్ష్మణ్ గుప్త మాట్లాడుతూ, "మాల్‌లో ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘం. భారతీయ సంస్కృతి, సంస్కరణల పట్ల ఈ సంస్థ విశేష కృషి చేస్తోంది" అని అభినందించారు.ఈ మహోత్సవంలో నల్లగొండ, చండూర్, మర్రిగూడ, దేవరకొండ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటా-2026తో ప్రపంచ వేదికపై తెలుగు వైభవం

**- ప్రవాసులు గ్రామాభివృద్ధికి భాగస్వాములు కావాలి**
**- గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి**

**అమనగల్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమెరికాలోని బాల్టిమోర్ నగరంలో అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అట్టహాసంగా నిర్వహించిన ఆటా-2026 కన్వెన్షన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిందని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి అన్నారు. ఆదివారంతో ముగిసిన ఈ మహాసభలు ప్రవాస భారతీయుల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయని ఆయన పేర్కొన్నారు. కన్వెన్షన్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బిజినెస్ ఫోరం, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఫోరం, పొలిటికల్ ఫోరం, ఎన్ఆర్ఐ కమిటీ ఫోరం, కల్చరల్ ఫోరం వంటి వేదికలు విద్యార్థులకు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు, వ్యాపారవేత్తలకు పెట్టుబడులపై విలువైన సమాచారం అందించాయని తెలిపారు.



తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని, ముఖ్యంగా తమ సొంత గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ఆటా కన్వెన్షన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఐక్యం చేస్తూ సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆటా-2026 కన్వెన్షన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ఆటా బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సభ్యుడు కిషోర్ గూడూరు, మనోహర్ రెడ్డి ఏనుగులను కలిసి గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి అభినందనలు తెలిపారు.

## గుండెకో వేగం - వేగాన్ని బట్టి ఆరోగ్యం, విశ్రాంతి సమయంలో గుండె వేగంగా కొట్టుకుంటే ఏమవుతుందో తెలుసా?

హార్ట్ రేట్ ఎక్కువగా ఉన్నప్పుడు రక్తనాళాల గోడలపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో అధిక రక్తపోటు, ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడానికి ఎక్కువగా ఉండటం అనేది శరీరంలో నిరంతర ఒత్తిడి లేదా వాపు ఉందనడానికి సంకేతం కావచ్చు. ఇది టైప్-2 మధుమేహం, ఇతర మెటబాలిక్ సమస్యలకు కూడా లింక్ అయి ఉంటుంది. 'రెస్టింగ్ హార్ట్ రేట్' అంటే ఏంటి, గుండె వేగంగా కొట్టుకుంటే ఏమవుతుంది, పాటించాల్సిన జాగ్రత్తల గురించి పూర్తి సమాచారాన్ని డాక్టర్ జగదీష్ మదిరెడ్డి అందించారు.శరీరం పూర్తి విశ్రాంతిలో ఉన్నప్పుడు గుండె నిమిషానికి కొట్టుకునే సంఖ్యనే 'రెస్టింగ్ హార్ట్ రేట్' అంటారు. ఇది కొలవడం చాలా సులభమే అయినప్పటికీ, మన గుండె ఆరోగ్యం గురించి ముఖ్యమైన ఆధారాల్ని అందిస్తుంది. ఒకే ఒక్కసారి కొలిచిన రీడింగ్ ఆధారంగా ఎలాంటి వ్యాధిని నిర్ధారించలేము. కానీ, మీ గుండె వేగం ఎల్లప్పుడూ ఎక్కువగా ఉన్నా లేదా చాలా తక్కువగా ఉన్నా, అది శరీరంలోని ఏవైనా అంతర్గత సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి దీనిని విస్మరించకూడదు.
మీ రెస్టింగ్ హార్ట్ రేట్ ఎక్కువగా ఉంటే (ఉదాహరణకు నిమిషానికి 80--90 పైబడి), ప్రతి నిమిషానికి మీ గుండె ఎక్కువ సార్లు కొట్టుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కాలక్రమేణా గుండె కండరాలు తీవ్ర ఒత్తిడికి గురై, బలహీనపడే అవకాశం ఉంటుంది. 'రెస్టింగ్ హార్ట్ రేట్' గురించి పూర్తి సమాచారాన్ని డాక్టర్ జగదీష్ మదిరెడ్డి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్.) అందించారు.ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. 63 శాతానికి పెరగనున్న డీఏ! మరి ఎంత జీతం ఉంటే ఇప్పుడు ఎంత



పెరుగుతుంది?క్యాబినెట్‌ను విస్తరించిన కర్ణాటక సీఎం డీకే శివకుమార్... 20 మందికి ఛాన్స్.. పదవులు దక్కింది వీరికే రొమాంటిక్ కామెడీ ట్రాక్‌లోకి నితిన్.. నాని వాయిస్ ఓవర్‌తో 'అలియాస్ రుక్మిణీ' గ్లింప్స్ అదుర్స్నేను కోరింది ఒక్కటే.. అది చేయకుంటే ప్రాణ నష్టం తప్పదు: స్వర్ణలత 'రంగం' భవిష్యవాణిసాధారణ పెద్దలలో: నిమిషానికి 60 నుండి 100 బీట్స్ వరకు ఉండటం సాధారణం.క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో: 55 నుంచి 80 ఎజూఎ వరకు ఉండొచ్చు.బాగా శిక్షణ పొందిన అథ్లెట్లలో ఇది 60 ఎజూఎ కంటే తక్కువగా ఉన్నప్పటికీ, అది ఆరోగ్యకరమైన విషయమేఫిట్‌గా ఉండే వ్యక్తుల్లో ఇది సాధారణం.అయితే, కొన్ని గుండె మందుల వాడకం లేదా గుండె విద్యుత్ వ్యవస్థలోసమస్యల వల్ల కూడా తగ్గవచ్చు.కింది పరిస్థితులలో వెంటనే డాక్టర్‌ని కలవడం మంచిది.మీరు అథ్లెట్ కాకపోయినప్పటికీ, రెస్టింగ్ హార్ట్ రేట్ ఎల్లప్పుడూ 100 ఎజూఎ కంటే ఎక్కువ లేదా 50 ఎజూఎ కంటే తక్కువ ఉంటే డాక్టర్‌ని సంప్రదించాలి.సాధారణంగా ఉండే మీ గుండె వేగంలో అకస్మాత్తుగా, సుదీర్ఘమైన మార్పులు కనిపిస్తే.గుండె వేగంలో మార్పుతో పాటు ఛాతీ నొప్పి, ఆయాసం, మైకం రావడం, స్పృహ తప్పడం, గుండె దడ లేదా విపరీతమైన అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.గుండె వేగాన్ని ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడానికి చిట్కాలుగుండె వేగాన్ని ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడానికి చిట్కాలు?క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామాలు (నడక, రన్నింగ్, సైక్లింగ్) చేయాలి.ప్రతిరోజూ 7 నుంచి 9 గంటల మంచి నిద్రపోవాలి.ధ్యానం లేదా రిలాక్సేషన్ పద్ధతుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి.పొగతాగడం పూర్తిగా మానేయాలి. ఆల్కహాల్, కెఫిన్ వినియోగాన్ని పరిమితం చేయాలి.శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. అలాగే అధిక రక్తపోటు (ద్రూ), మధుమేహం థైరాయిడ్ వంటి సమస్యలను అదుపులో ఉంచుకోవాలి.స్మార్ట్‌వాచ్‌లు / ఫిట్‌నెస్ బ్యాండ్‌లు: ప్రస్తుతం లభిస్తున్న స్మార్ట్‌వాచ్‌ల ద్వారా ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మీ రెస్టింగ్ హార్ట్ రేట్‌ను సులభంగా ట్రాక్ చేయొచ్చు.గుండె జబ్బుల ముందస్తు సంకేతం: అధ్యయనాల ప్రకారం, సుదీర్ఘ కాలం పాటు విశ్రాంతి గుండె వేగం84-90 కంటే ఎక్కువగా ఉన్నవారిలో భవిష్యత్తులో గుండెపోటు లేదా ఇతర రక్తనాళాల సమస్యలు వచ్చే అవకాశం కొద్దిగా ఎక్కువగా ఉంటుంది.
=ఎ= ఎలా కొలుచుకోవాలి?: ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే, మంచం మీద నుంచి లేవకముందే మీ చేతి మణికట్టు (ఔతీఅర్) పై వేళ్లు ఉంచి, 60 సెకన్ల పాటు కొట్టుకునే సంఖ్యను లెక్కిస్తే సరిగ్గా =ఎ= తెలుస్తుంది.సమయం తెలుగు సంప్రదించిన వైద్య నిపుణులు?డాక్టర్ కార్డియాలజిస్ట్,

# ఈ ఏడాది కుంభవృష్టి వర్షాలు : భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత

ఈ ఏడాది కుంభవృష్టి వర్షాలు కురుస్తాయని మాతంగి స్వర్ణలత తెలిపారు. సికింద్రాబాద్? ఉజ్జయిని మహంకాళి బోనాల (లష్కర్?) ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. కుంభవర్షాలతో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ప్రాణనష్టం, అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. వావివరసలు లేకుండా జనాలు ప్రవర్తిస్తారని భవిష్యవాణిలో మాతంగి స్వర్ణలత తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలతో జాగ్రత్త : తన విగ్రహ ప్రతిష్ఠ చేస్తామన్నారు కానీ చేయటం లేదని, అందరినీ కాపాడుతున్నాను కానీ తన మాటను ఆచరించడం లేదని మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ విషయం తనకు ఆగ్రహాన్ని కలిగిస్తుందన్నారు. ఎవరు అడ్డొచ్చినా విగ్రహ ప్రతిష్ఠ చేయించుకుని తీరుతానన్నారు. ఈ ఏడాదిలో కుంభవృష్టి వర్షాలు ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వరదల్లో కొట్టుకుపోయే అవకాశం ఉందని భవిష్యవాణి వినిపించారు. ప్రాణనష్టం కూడా జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు సైతం ఉన్నాయని వివరించారు."నేను సంతోషంగా రాలేదు, కోపంతో వచ్చా. నా విగ్రహ ప్రతిష్ఠ చేస్తానని చేయలేదు. మీ ప్రశ్నలకు సమాధానాలు ఎందుకు చెప్పాలి. ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయి. కుంభవర్షంలో ప్రజలు



కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. ప్రాణనష్టం, అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి. నా విగ్రహ ప్రతిష్ఠ చేస్తే కోరికలు నెరవేరుస్తాను. ఆర్నెళ్లలో విగ్రహ ప్రతిష్ఠ జరగకుంటే వాడవాడలా ప్రాణనష్టమే" - స్వర్ణలత, మాతంగి6 నెలల్లో విగ్రహం ప్రతిష్ఠించకపోతే ప్రాణనష్టం : వావి వరసలు మరిచి ఘోరాలు చేస్తారని, సంతోషమనేది లేకుండా చేస్తున్నారని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. బాల బచ్చలను కాపాడుకుంటానని అభయమిచ్చారు. ఈ ఏడాది బాగా నిరుత్సాహపరిచారన్నారు. మనసు తృప్తి లేకుండా చేస్తున్నారని మాతంగి స్వర్ణలత తెలిపారు. తాను దోసెడంత కల్పిస్తున్నా, తనకు మాత్రం గోరంత చేయలేకపోతున్నారని అన్నారు. కోరిందల్లా కొంగు బంగారం చేస్తానని, తన విగ్రహ ప్రతిష్ఠ చేయాలన్నారు. 6 నెలల్లో విగ్రహం ప్రతిష్ఠించకపోతే వాడవాడలా ప్రాణనష్టం కలిగిస్తానని హెచ్చరించారు. అడ్డొచ్చిన వారిని కాలికింద నలిపేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రాప్రతిష్ఠించకపోతే వాడవాడలా ప్రాణనష్టం మయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు.జోగినీలకు ఐడీ కార్డులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం : రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉంటుందని రంగం భవిష్యవాణిలో తెలిపారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలు అధికంగా రావటంతో కాస్త ఒత్తిడి జరిగిందన్నారు. జోగినిలు ప్రత్యేక గుర్తింపు కావాలని కోరారని, భవిష్యత్?లో వారికి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు.సరైన విధంగా దర్శనాలు జరిగే విధంగా చూస్తామని చెప్పారు. వారికి ఐడీ కార్డులు ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్?గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అమ్మవారికి సేవ చేసే వారికి 3 శాఖల సమన్వయంతో లాల్ దర్వాజా బోనాలలో ఏర్పాటు చేస్తామన్నారు. వారికి గుర్తింపు ఇచ్చే విషయంలో సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.బోనాలను దేశవ్యాప్తంగా అందరూ వీక్షించారు : మహంకాళి బోనాలను దేశవ్యాప్తంగా అందరూ వీక్షించారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నిన్న ఉదయం నుంచే వేలాది మంది మహిళలు బోనాలను సమర్పించారన్నారు. రంగం కార్యక్రమం విజయవంతగా పూర్తయిందని, అంబారీ ఉరేగింపు జరుగుతుందని వివరించారు. ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఓ చరిత్ర ఉందని, 200 ఏళ్ల నుంచి ఇక్కడ బోనాల పండుగ జరుగుతూ వస్తోందన్నారు.

# 'మణుగూరు మనుగడ కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం'

**రుద్రంపూర్, ఆగస్టు 03 :** మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ వేలంపాటలో జెన్‌కో, సింగరేణి సంస్థలు పోటీ పడగా చివరకు 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో సింగరేణి దక్కించుకోవడం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాటాలు, ఉద్యమాలు, కార్మికుల ఐక్యస్ఫూర్తికి దక్కిన ఘన విజయమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారాంయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాకు విషయంలో జెన్కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించాలని ఉద్యమం చేసిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. అదేవిధంగా సింగరేణి మాత్రమే వేలంపాటలో పాల్గొనేలా చేసి బ్లాకును సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేసింది, మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గనుల వద్ద ఆందోళనలు, వినతిపత్రాల సమర్పణ, నిరసన కార్యక్రమాలు నిర్వహిం చడమే కాకుండా, అరెస్టులను సైతం లెక్కచేయ కుండా ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిం చామని గుర్తు చేశారు.ఆ ఉద్యమాల ఫలితంగా నే నేడు సింగరేణి వేలంలో పాల్గొని 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను దక్కించుకుందని తెలిపారు. ఈ విజయానికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరా వు రాష్ట్ర ప్రభుత్వానికి



రాసిన లేఖల ı, ఏఐటీ 'ూసీ చేపట్టిన ఉద్యమాలు కీలకంగా దోహద పడ్డాయన్నారు. పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి మనుగడకు ప్రాణాధారమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, మణుగూరు ప్రాంత అభివృద్ధి, సింగరేణి సంస్థ భవిష్యత్ ఈ బ్లాక్‌పై నే ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో మణుగూరు బ్లాక్‌ను జెన్‌కో పేరుతో వేలంలో ప్రవేశపెట్టి, చివరకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు జరిగిన ప్రయత్నాలను ఏఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘ టించిందన్నారు "జెన్‌కో కాదు. సింగరేణికే మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ కేటాయిం చాలి" అనే నినాదంతో చేపట్టిన ఉద్యమం చివరకు విజయాన్ని సాధించిందని తెలిపారు.' 'సేవ్ సింగరేణి -- సేవ్ మణుగూరు" నినాదంతో సాగిన ఈ ఉద్యమం కార్మికుల ఐక్యతకు, సంకల్పానికి ప్రతీకగా నిలిచిందనా ్నరు. జెన్‌కో పై పైచేయి సాధిస్తూ సింగరేణి 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను దక్కించుకోవడం ఏఐటీయూసీ ఉద్యమ చరిత్రలో మరో చిరస్మరణీయ విజయమని మయ్య, కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**హైదరాబాద్ :** యువతకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిం టినీ వెంటనే భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని బీజేపీ, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు కల్లబొల్లి కబుర్లు చెప్పాయన్నారు. కాంగ్రెస్ సర్కార్ జాబ్ కేలండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీకి ఎటువంటి నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో ఖమ్మం జిల్లా న్యూలక్ష్మీపురంకు చెందిన వేణుకుమార్ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర విచారకరమన్నారు.దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో



ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ పేరిట సరూర్ నగర్ స్టేడియంలో 2023 మే 8వతేదీన బహిరంగ సభ పెట్టి తాము అధికారంలోకి వచ్చాక ఏటా 2లక్షల ఉద్యోగాలిస్తామన్న హామీని గత నెల 18న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే చోట జరిగిన మీటింగులో మరోసారి గుర్తు చేశారన్నారు.

# హైదరాబాద్‌లో కొత్త ఆర్టీసీ బస్ డిపోలు
## ఈ ప్రాంతాల్లోనే నూతన డిపోలు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు


**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణ యం తీసుకుంది. నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం, మరో వైపు నగర శివారు ప్రాంతాలు వేగంగా విస్తరి స్తుండటంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్ డిపోలను అందుబాటులోకి తేనుంది. సంస్థ అవసరాలు, భవిష్యత్తు రవాణా ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని నగరంలో కొత్తగా 3 నుంచి 5 వరకు బస్ డిపోలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ముందస్తుగా ముషీరాబాద్‌లోని 5 ఎకరాల స్థలంలో హైదరాబాద్-3 డిపోను, నాగారం రోడ్డులోని 5 ఎకరాల విస్తీర్ణంలో జవహర్‌నగర్ డిపోను



ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వీటితో పాటు గతంలో రకరకాల కారణాలతో మూతబడిన రాణిగంజ్-2 డిపోను పునరుద్ధరించి, ఆధునిక వసతులతో రీ-మోడిఫికేషన్ చేసి త్వరలోనే పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 26 బస్ డిపోలు కొనసాగుతుండగా.. ఈ ఏడాది డిసెంబరు నాటికి వీటి సంఖ్యను 31కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో కొత్త డిపోల ఏర్పాటుకు తగిన స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను ఆర్టీసీ అధికారులు కోరారు. శివారు ప్రాంతాల్లో డిపోలు అందుబాటులోకి వస్తే నగర శివార్ల ప్రజలకు ప్రజారవాణా మరింత సులభతరం కానుంది.ప్రస్తుతం గ్రేటర్ ఆర్టీసీ ప్రతినిత్యం సుమారు 2800 బస్సులను నడుపుతుండగా.. వాటిలో 493 ఎలక్ట్రిక్ బస్సు లు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం హయత్ నగర్-2 డిపో నుంచి 98, హెచ్‌సీయూ డిపో నుంచి 101, కూకట్‌పల్లి డిపో నుంచి 20, మియాపూర్-2 డిపో నుంచి 100, కంటోన్మెంట్ డిపో నుంచి 80, రాణిగంజ్ డిపో నుంచి 75 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను పూర్తిస్థాయి ఈవీ జోన్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 26 డిపోలలోనూ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారుహైదరాబాద్: షాపులోకి వెళ్లొచ్చేలోపే స్కూటీ మాయంనగర శివారు ప్రాంతాల్లోని ప్రతి డిపోలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చే ఎలక్ట్రిక్ బస్సులు కూడా రాత్రి వేళల్లో సమీపంలోని ఈ డిపోలలో సులువుగా ఛార్జింగ్ చేసుకొని తెల్లవారుజామున మళ్లీ జిల్లాలకు తిరుగు ప్రయాణమయ్యే వెసులుబాటు కలుగుతుంది. ఈ చర్యల ద్వారా పర్యావరణహిత రవాణాతో పాటు నగరంలో బస్సు సర్వీసుల సమర్థత మరింత ఆర్టీసీ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శాంతించిన గోదావరి - భద్రాచలంలో పారిశుద్ధ్య చర్యలు అత్యవసరం

**భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి వరద పూర్తిగా సాధారణ స్థాయికి చేరుకుంది. ఈసారి వరద ఉద్ధృతి ఎంత వేగంగా పెరిగిందో, అదే వేగంతో తగ్గిపోవడం విశేషంగా నిలిచింది. కేవలం 24 గంటల వ్యవధిలో మూడు ప్రమాద హెచ్చరికలను అధికారులు వరుసగా ఎత్తివేశారు. శనివారం రాత్రి 11:16 గంటలకు నీటిమట్టం 52.90 అడుగులకు తగ్గడంతో మూడో ప్రమాద హెచ్చరికను తొలగించారు. ఆదివారం ఉదయం 7:45 గంటలకు 47.90 అడుగులకు చేరడంతో రెండో హెచ్చరికను, సాయంత్రం 5:12 గంటలకు 42.90 అడుగులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను కూడా ఎత్తివేశారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండానే గోదావరి ప్రవహిస్తోంది. వరద నీరు తగ్గడంతో ప్రధాన రహదారులు కూడా అందుబాటులోకి



రావడంతో వాహన రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. అయితే వరద మిగిల్చిన బురద స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తోంది.పారిశుద్ధ్య చర్యలు అత్యవసరం : గంటగంటకూ నీటిమట్టం తగ్గుతుండటంతో స్నాన ఘాట్‌లు కూడా నీటి నుంచి బయటపడుతున్నాయి. మరికొంత నీరు తగ్గితే శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు స్నానాల రేవులోకి ప్రవేశం కల్పించే అవకాశం ఉంది. అయితే నీరు తగ్గిన తర్వాత ఘాట్‌ల మెట్లు, కల్యాణకట్ట పరిసరాల్లో బురద పేరుకుపోయే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. సరిపడా కార్మికులు, మోటార్లను సిద్ధంగా ఉంచి బురదను వెంటనే తొలగించాలి. అలాగే దోమల నివారణ కోసం మందు పిచికారీ, ఫాగింగ్ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వచ్చే ప్రాంతం కావడంతో గ్రామ పంచాయతీ, వైద్యశాఖ సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.పుష్కరాల పనులకు సన్నాహాలు : మరోవైపు రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు అధికారులు వేగం పెంచుతున్నారు. సుమారు కోటి మంది భక్తులు వస్తారనే అంచనాతో రూ.36.94 కోట్ల వ్యయంతో ఘాట్‌ల అభివృద్ధి పనులకు నీటిపారుదల శాఖ టెండర్లను ఖరారు చేసినట్లు సమాచారం. త్వరలోనే పనులు ప్రారంభించి పాత నిర్మాణాలను తొలగించి ఆధునిక సదుపాయాలతో కొత్త ఘాట్‌లను నిర్మించనున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ నెలలోనే పనులు ప్రారంభించి వచ్చే శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎస్‌పీఆర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 03 :** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని 'హ్రా=' (సర్వేపల్లి రాధాకృష్ణ) హైస్కూల్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఉమ్మడిగా ఫిర్యాదు ప్రతులు సమర్పించారు. ?రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నేతృత్వంలో , , తదితర ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు బృందంగా వెళ్లి పాఠశాల యాజమాన్య చట్టపర ఉల్లంఘనలపై అధికారులకు ఆధారాలతో వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. ?ఈ సందర్భంగా ఫౌండర్ ఁ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, దేవరకొండ ఇన్‌చార్జి జార్పుల జగన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఎండి. సిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రమేష్ నాయక్ మాట్లాడుతూ..ఆర్‌జేడీఎస్‌ఈ హైదరాబాద్ (ప్రొసీడింగ్స్) ప్రకారం 'హ్రా=' (సర్వేపల్లి రాధాకృష్ణ) అనే పేరును వాడటానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం కోర్టు, విద్యాశాఖ ఉత్తర్వులను



దిక్కరిస్తోందన్నారు. విద్యాశాఖ నిబంధనలు (1) ప్రకారం పేరు మార్పు అధికారికంగా అయ్యే వరకు ఈ పాఠశాలలో తరగతులు నిర్వహించడం లేదా నూతన అడ్మిషన్లు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధం అన్నారు. అటువంటిది సదరు పాఠశాల నిర్మాణం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండడం, అడ్మిషన్లు చేపట్టడం, హాస్టల్ నిర్వహించడం చేస్తుందన్నారు. కావునా అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నల్లగొండలోని దేవరకొండ రోడ్డు బ్రాంచ్‌లో జరుగుతున్న ఉల్లంఘనలపై కూడా విచారణ జరిపించాలన్నారు.

# సమస్యలపై ఆరోగ్య శాఖ మంత్రికి వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్:** సచివాలయం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సోమవారం ఆరోగ్య శాఖ సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖకు సంబంధించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఆరోగ్య సంబంధిత సమస్యలు, ప్రభుత్వ వైద్య సంస్థల పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది అందుబాటు, ప్రజారోగ్య సేవల మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఆరోగ్య శాఖ కు సంబంధించి పలు ప్రతిపాదనలు మంత్రికి అందించి మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రతిపాదనలు.బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆస్పత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వెంటనే తేవాలని , పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఏర్పాటుకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోర్తాడ్ మండలంలోని పాలెం లేదా తిమ్మాపూర్ గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని కోరారు.

# అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి మోసం చేశారు.

**హైదరాబాద్, ఆగస్టు 3 :** అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో (సోమవారం) మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. గడ్డం వేణు రాసింది సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని చెప్పుకొచ్చారు.యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు..వేణు రాసిన సూసైడ్



నోట్ సీఎం రేవంత్‌రెడ్డికి అందిందా...? రాష్ట్రంలో, దేశంలో యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు ఈ విషయంపై స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ కనపడరని చెప్పుకొచ్చారు. సొంత నియోజకవర్గంలో యువకుడు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నం చేసుకుంటే భట్టి ఎందుకు స్పందించరని ప్రశ్నల వర్షం కురిపించారు. 16,979 ఉద్యోగాలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పిందన్నారు. తమ హయాంలో 2లక్షల 32వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని ప్రస్తావించారు.రేవంత్ రెడ్డికి సప్లిమెంటరీలో పాస్ కావడం అలవాటు.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను పట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి క్రిమినల్ వేస్ట్ అంటే రాహుల్ గాంధీలో ఎందుకు ఎలాంటి చలనం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. ఐటీ రంగంలో ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రపంచంలో రాణిస్తున్నారని వ్యాఖ్యానించారు. 83 క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డిని సీఎం చేయడం క్రిమినల్ వేస్ట్ కాదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ.. రేవంత్‌రెడ్డిని నమ్మడం క్రిమినల్ వేస్ట్ అని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్‌రెడ్డికి సప్లిమెంటరీలో పాస్ కావడం అలవాటని విమర్శించారు. ఎమ్మెల్యేగా ఓడిపోతే సప్లిమెంటరీలో రేవంత్‌రెడ్డి ఎంపీ అయ్యారని చెప్పుకొచ్చారు. ఆయన ఎన్నడైనా పోటీ పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలు రాశారా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి సమాధి కట్టడం ఇంజినీరింగ్ విద్యార్థులకు తెలుసు అని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.

# టీమిండియాలో సంజూ శాంసన్ శకం ముగిసిందా..



అపారమైన ప్రతిభ ఉన్నా అదృష్టం ఏమాత్రం కలిసిరాని భారత క్రికెటర్లలో సంజూ శాంసన్ పేరు ముందు వరుసలో ఉంటుంది. తాజాగా జట్టులో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జాతీయ జట్టులో అతని ప్రయాణం దాదాపు ముగిసినట్లే అనిపిస్తోంది. కుర్రాళ్ల రాక, వరుస వైఫల్యాలతో అతని పునరాగమనం ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. సెలెక్టర్లు సైతం అతడిని పక్కనపెట్టడమే మంచిదనే కఠిన నిర్ణయానికి వచ్చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. నిలకడలేమి.. అతిపెద్ద శత్రువు..సంజూ శాంసన్ బ్యాటింగ్ శైలి చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అద్భుతమైన టైమింగ్, కళ్లు చెదిరే షాట్లతో మైదానంలో పరుగుల వరద పారించగల సత్తా అతడి సొంతం. అయితే జాతీయ జట్టు తరఫున ఆడుతున్నప్పుడు నిలకడ లేకపోవడం అతడికి అతిపెద్ద మైనస్‌గా మారింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఏటా అదరగొట్టే ఈ కేరళ కుర్రాడు.. టీమిండియా జెర్సీ వేసుకున్నాక మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వచ్చిన అడపా దడపా అవకాశాలను రెండు చేతులా ఒడిసిపట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యాడు. కొన్ని మ్యాచుల్లో అద్భుతంగా ఆడినా.. ఆ వెంటనే వరుసగా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడం అతడి కెరీర్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లలో తనదైన మార్క్ చూపించలేకపోవడంతో సెలెక్టర్ల దృష్టిలో పడలేకపోయాడు. కేవలం అడపాదడపా మెరుపులు మాత్రమే జాతీయ జట్టులో సుదీర్ఘకాలం పాటు నిలబెట్టలేవన్న కఠిన వాస్తవం అతడికి ఇప్పుడు నెమ్మదిగా అర్థమవుతోంది.కుర్రాళ్ల రాకతో పెరిగిన తీవ్ర పోటీ.ప్రస్తుతం భారత క్రికెట్‌లో యువ రక్తం ఉరకలేస్తోంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్, వికెట్ కీపర్ స్థానాలకు విపరీతమైన పోటీ నెలకొంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి కుర్రాళ్లు ఓపెనర్లుగా జట్టులో పాతుకుపోయారు. ఇక వికెట్ కీపర్ల విషయానికొస్తే.. భయంకరమైన రోడ్డు ప్రమాదం తర్వాత అద్భుతంగా పునరాగమనం చేసిన రిషబ్ పంత్ మేనేజ్‌మెంట్ తొలి ఎంపికగా మారాడు. మరోవైపు ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ లాంటి ప్రతిభావంతులు సైతం తమ వంతు అవకాశాల కోసం వేచిచూస్తున్నారు. మిడిలార్డర్‌లో రింకూ సింగ్, శివమ్ దూబే లాంటి హిట్టర్లు తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముప్పై ఏళ్లకు చేరువవుతున్న సంజూ శాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కడం ఒక కలలాగే మిగిలిపోయేలా కనిపిస్తోంది. జట్టులోని ప్రతి స్థానానికి ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లు పోటీపడుతున్న ప్రస్తుత తరుణంలో ఒకప్పటిలా ఫామ్ లేకున్నా అవకాశాలు దక్కడం అసాధ్యం.కొత్త మేనేజ్‌మెంట్ ప్రణాళికల్లో లేనట్లేనా?టీమిండియాలో ఇప్పుడు

# టీమిండియాలోకి దేశవాళీ సంచలనం ఎంట్రీ.. ఎందుకో తెలుసా?



శ్రీలంకతో త్వరలో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మోకాలి గాయం తగ్గకపోవడంతో ఈ పర్యటనకు దూరం కానున్నాడు. బీసీసీఐ వైద్యాధికారుల సూచనల మేరకు బుమ్రా స్థానంలో జమ్మూ కాశ్మీర్ పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీని జట్టులోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సమయంలో జస్ప్రీత్ బుమ్రా ఎడమ మోకాలికి గాయమైంది. ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకంతో శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసినప్పటికీ, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో అతడు బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదు. రాబోయే ముఖ్యమైన మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకొని బుమ్రాపై అనవసర ఒత్తిడి తేకూడదని బీసీసీఐ వైద్య బృందం నిర్ణయించింది. వైద్యుల సలహా మేరకు అతడికి మరికొంత విశ్రాంతి నివ్వాలని సెలెక్టర్లు భావించారు.జమ్మూ కాశ్మీర్ సంచలనం ఆకిబ్ నబీకి ఊహించని ఛాన్స్..బుమ్రా దూరమవ్వడంతో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన 29 ఏళ్ల పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీకి జాతీయ జట్టు నుంచి పిలుపు రావడం దాదాపు ఖాయమైంది. పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రాంతం ఆధారంగా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించనున్న మూడో ఆటగాడిగా నబీ నిలవనున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో అతడు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనే అతడిని ఈ స్థాయికి తీసుకెళ్లింది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్



భారత క్రికెట్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ అవసరమా? గౌతమ్ గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు అప్పగించాలా? జింబాబ్వేపై 3-0 తేడాతో సిరీస్ క్లీన్ స్వీప్ చేయడంతో సోషల్ మీడియాలో ఈ చర్చ తీవ్రమైంది. ఇంగ్లండ్‌లో ఘోర పరాజయం తర్వాత, యువ జట్టును లక్ష్మణ్ విజయపథంలో నడిపించిన తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.ఇంగ్లండ్ పర్యటనలో నిరాశ.. జింబాబ్వేలో రికార్డు విజయం..ఇటీవల ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు పేలవ ప్రదర్శనతో తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 4-0 తేడాతో వైట్‌వాష్ కావడంతో పాటు వన్డే సిరీస్‌ను సైతం కోల్పోయింది. ఐర్లాండ్‌పై కూడా ఓటమి పాలుకావడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ పీడకల లాంటి ఇంగ్లండ్ టూర్ తర్వాత, గంభీర్ సహా సీనియర్ సహాయక సిబ్బందికి బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌కు స్టాండ్-ఇన్ కోచ్‌గా వెళ్లిన వీవీఎస్ లక్ష్మణ్.. యువకులతో నిండిన జట్టును అద్భుతంగా నడిపించాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన భారత కుర్రాళ్లు ఏకంగా 3-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి పాత పరాజయాలకు ప్రతీకారం తీర్చుకున్నారు. ఇది కూడా చదవండి: చైనా గడ్డపై తెలుగమ్మాయి గర్జన.. వరల్డ్ కప్‌లో ఉషా సింగ్‌కు స్వర్ణం, మను భాకర్‌కు కాంస్యం! నెట్టింట వైరల్‌గా మారిన డ్రెస్సింగ్ రూమ్ వీడియో..జింబాబ్వేపై అద్భుత విజయానంతరం బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంది. అందులో సిరీస్ విజయం తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరినొకరు ప్రశంసించుకోవడం కనిపించింది. ఆవల్యాలంలో జట్టును అద్భుతంగా నడిపించిన లక్ష్మణ్ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన తీరును నెటిజన్లు ఆకాశానికెత్తుతున్నారు. ఇంగ్లండ్ టూర్‌లోని నెగిటివ్ వాతావరణం నుంచి కుర్రాళ్లను బయటకు తీసుకువచ్చి, వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన విధానం అద్భుతమని కితాబిస్తున్నారు. ఈ వీడియో క్షణాల్లో వైరల్‌గా మారడంతో, సోషల్ మీడియాలో గంభీర్ వర్సెస్ లక్ష్మణ్ అనే సరికొత్త చర్చకు తెరలేచింది.గంభీర్‌ను తప్పించి లక్ష్మణ్‌ను తీసుకురావాలన్న ఫ్యాన్స్.. జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అభిమానులు గంభీర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌ను వెంటనే నియమించాలంటూ బీసీసీఐకి సూచిస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంతో ఆటగాళ్లను ప్రోత్సహించడం లక్ష్మణ్ శైలి అని, గంభీర్ తీవ్రమైన స్వభావం జట్టుకు నష్టం

# భారత్‌లో బంగారం ధర రూ.37,000 మేర తగ్గినా, ప్రజలు ఎందుకు కొనడం లేదు..



ప్రజలకు బంగారంపై విరక్తి కలిగిందా? లేక ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తిని మరీ సీరియస్‌గా తీసుకున్నారా? గణాంకాలు కూడా దాదాపు ఇలాంటి విషయాన్నే సూచిస్తున్నాయి. బంగారం చౌకగా లభిస్తున్నప్పటికీ, ప్రజలు దానికి దూరంగా ఉంటున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వారి 2026 రెండవ త్రైమాసిక నివేదిక ప్రకారం, బంగారం డిమాండ్ 6 శాతం మేర పడిపోయింది. ప్రజలు బంగారం కొనడానికి వెనుకాడుతున్నారు.
డబ్ల్యూజీసీ నివేదిక ప్రకారం, ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో భారతదేశంలో బంగారం డిమాండ్ గతేడాదితో పోలిస్తే 6% తగ్గి 131.4 టన్నులకు పడిపోయింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బంగారం డిమాండ్ 139.7 టన్నులకు చేరుకుంది. బంగారం ధరల విషయానికొస్తే, జనవరి నుంచి ధర రూ.37,000 మేర తగ్గింది. బంగారం ధరలు పడిపోయినప్పటికీ, డిమాండ్‌లో ఎలాంటి మార్పు లేదు. ఆభరణాల డిమాండ్ 15% కంటే ఎక్కువగా తగ్గి, 88.8 టన్నుల నుంచి 75.1 టన్నులకు పడిపోయింది.
బంగారం ఎంత చౌకగా మారింది?
ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న ముడి చమురు ధరలు బంగారం ధరలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చిపెట్టాయి. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నాయి. జనవరి 29న, 10 గ్రాముల బంగారం ధర రూ.1.79 లక్షలకు చేరి గరిష్ట స్థాయికి చేరుకుంది. కానీ అప్పటి నుండి బంగారం ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర రూ.1.42 లక్షలకు చేరింది. అంటే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.37,000 మేర తగ్గిపోయింది. సాధారణంగా ధరలు తగ్గిన తర్వాత కొనుగోళ్లు పెరుగుతాయి. కానీ భారతదేశంలో బంగారం డిమాండ్ గణనీయంగా పడిపోయింది.భారతదేశంలో బంగారం డిమాండ్ తగ్గడానికి కారణం ఏమిటి?బంగారం దిగుమతులపై పెరిగిన పన్ను: గల్ఫ్ యుద్ధ సమయంలో ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని 6% నుండి 15%కి పెంచింది. దీనివల్ల బంగారం దిగుమతుల వ్యయం పెరిగి, కొనుగోళ్లు మందగించాయి. ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో బంగారం దిగుమతులు గతేడాదితో పోలిస్తే 23% తగ్గి 98.1 టన్నులకు పడిపోయాయి.ప్రధాని మోదీ విజ్ఞప్తి ప్రభావం చూపింది: ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంగారం దిగుమతులపై వెచ్చించే విదేశీ మారక నిల్వల భారాన్ని తగ్గించేందుకు ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ప్రధాని విజ్ఞప్తి

# జియో యూజర్లకు భారీ గుడ్‌న్యూస్.





రిలయన్స్ జియో తన లక్షలాది మంది వినియోగదారులకు ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. రిలయన్స్ జియో రూ.10,000 విలువైన కొత్త 'ఫ్రీడమ్ ఆఫర్'ను ప్రారంభించింది. ఇది గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఒక కొత్త ప్లాన్. ఈ గృహ విభాగంలో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ రెండూ ఉంటాయి. ఈ ప్లాన్ జియో వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దీనిని 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టారు. భారతదేశానికి ఎంతో ప్రత్యేకమైన ఈ రోజుకు ముందే రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఈ ఆఫర్‌ను సైలెంట్‌గా ప్రవేశపెట్టింది. ఈ ప్యాక్ ఆసక్తికరంగా ఉంది. ఎందుకంటే ఇది 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తుంది. ఇది కాకుండా, 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందించే మరో బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ జియో వద్ద లేదు. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ప్రయోజనాలను తెలుసుకుందాం.రిలయన్స్ జియో తన రూ.10,000 ఫ్రీడమ్ ప్యాక్‌తో 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ రెండింటికీ 100ఎంబీపీఎస్ వేగవంతమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను అందిస్తుంది. వినియోగదారులకు ఉచిత వాయిస్ కాలింగ్ కూడా లభిస్తుంది. అదనంగా, ఈ ప్లాన్ 1,000కు పైగా టీవీ ఛానెళ్లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది. వీటిని వారు జియోటీవీ యాప్ ద్వారా చూడవచ్చు. మంచి విషయం ఏమిటంటే, వీటన్నింటి కోసం కస్టమర్లు కేవలం ఒకేసారి చెల్లింపు చేస్తే సరిపోతుంది. ఈ ప్లాన్‌లు ప్రత్యేకంగా ఒకేసారి చెల్లింపును ఇష్టపడేవారి కోసం, తరచుగా రీఛార్జ్‌ల ఇబ్బందిని కోరుకోని వారి కోసం రూపొందించింది.ఈ ప్లాన్‌తో పాటు అనేక ఉచిత ఓటీటీ (ఓవర్-ది-టాప్) సబ్‌స్క్రిప్షన్లు లభిస్తాయి. వీటిలో జియోహాట్‌స్టార్, సోనీలివ్, జీ5, సన్‌నెక్స్ట్, హోయ్‌చోయ్, డిస్కవరీ, ప్లస్, లయన్స్‌గేట్ ప్లే, షెమారూమీ, ఈటీవీ విన్ ఉన్నాయి. ఈ 12 ఓటీటీ ప్రయోజనాలు, వినియోగదారులు తమకు

# దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి.. రవాణా సామర్థ్యం



దేశానికి విద్యుత్ వెలుగులు.. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతుంది. 2025 జులై నెలతో పోలిస్తే, జులై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జులై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జులై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి.. బొగ్గు రంగంలో నిలకడ, సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి రంగంలో 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జులై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జులైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జులైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జులై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

మంగళవారం,
ఆగస్టు 04, 2026

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



## నాకు 5 వేలు, 10 వేల రూపాయలతో బ్రతకడం కూడా తెలుసు..:



జబర్దస్త్ ద్వారా కేవలం నటులు మాత్రమే కాదు యాంకర్స్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అనసూయ, రష్మీ గౌతమ్ లాంటి వారు మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కామెడీ షో ద్వారానే.. అలాగే ఆ మధ్య జబర్దస్త్ ద్వారా యాంకర్ గా మారింది ఓ ముద్దగుమ్మ ఆమె సౌమ్య రావు. సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్య రావు. ఇక జబర్దస్త్ ద్వారా ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది.

యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను మంచి మేకప్ వేసుకున్నా, మంచి డ్రెస్ వేసుకున్నా అవుట్‌ఫిట్ చూపించడానికి మాత్రమే పెడతానని, కానీ కొంతమంది తినే ఫుడ్ నుంచి ఇంట్లోకి వచ్చిన కాక్రోచ్ వరకు మొత్తం షేర్ చేస్తుంటారు అని తెలిపింది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ గురించి మాట్లాడుతూ..ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను

## వయసులో నాకంటే చిన్నోడు.. కానీ అతడి యాక్టింగ్ చూసి కాళ్లపై పడిపోయా



ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి తన సినీ ప్రస్థానంలో ఎదురైన కొన్ని కీలక మలుపులు, అనుభవాలను పంచుకున్నారు. రచయితగా ఆయనకు లేడీస్ టైలర్ సినిమా ప్రధాన బ్రేక్ థ్రూగా నిలిచింది. దర్శకుడు వంశీ పరిచయంతో ఈ సినిమాకు ఏడు సన్నివేశాలు ఒక్క రోజులోనే రాసిచ్చినట్లు భరణి గుర్తుచేసుకున్నారు. లేడీస్ టైలర్ తర్వాత వంశీతో కలిసి కనకమహాలక్ష్మి రికార్డింగ్, లాయర్ సుహాసిని, లింగబాబు లవ్ స్టోరీ, చెట్టు కింద ప్లీడర్ వంటి అరడజనుకు పైగా చిత్రాలకు పనిచేశారు. యమలీల చిత్రంతో ఒక ఏడాదిలో ఇరవై ఆరు సినిమాలు చేసే అవకాశం వచ్చిందని, అది మానవాతీతమైన స్థితి అని పేర్కొన్నారు. ఈవీవీ సత్యనారాయణ, ఎస్.వి. కృష్ణా రెడ్డిల దర్శకత్వంలో నటించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాఘవేంద్రరావు, వి.వి. వినాయక్, పూరీ జగన్నాథ్ వంటి పలువురు దర్శకులతో కలిసి పనిచేశారు. తన కెరీర్‌లో కొన్ని చేదు అనుభవాలను కూడా తనికెళ్ళ భరణి గుర్తుచేసుకున్నారు. క్రాంతి కుమార్ దర్శకత్వంలో ఒక చిత్రానికి మెయిన్ విలన్‌గా తనను ఎంపిక చేసి, తర్వాత వేరొకరితో ఆ పాత్ర చేయించిన సంఘటనను వివరించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి వెళ్లగా, తాను ఆ పాత్రలో లేనని తెలిసి నిరాశ చెందానని తెలిపారు.మరొక ముఖ్యమైన చేదు అనుభవం దర్శకుడు మణిరత్నంతో ముడిపడి ఉంది. ఒక సందర్భంలో దళపతి చిత్రం కోసం మణిరత్నం తనను పిలిపించి కథ చెప్పి, ఫొటోషూట్ కూడా చేయించారు. అయితే, ఆ పాత్రకు తాను చాలా చిన్న వయస్కుడిగా ఉన్నానని, వయసు మళ్లిన వ్యక్తి అవసరమని మణిరత్నం చెప్పడంతో ఆ అవకాశం చేజారిపోయింది. ఆ పాత్రను ప్రముఖ నటుడు అమ్రిష్ పురి పోషించారు. మణిరత్నం సినిమా కోల్పోయిన బాధ చాలా కాలం వేధించిందని భరణి అన్నారు. ఈ చేదు అనుభవం, చాలా ఏళ్ల తర్వాత తీరిపోయిందని తనికెళ్ళ భరణి వివరించారు. పొన్నియిన్ సెల్వన్ చిత్రం కోసం మణిరత్నం కార్యాలయం నుండి తనకు పిలుపు వచ్చిందని, తెలుగు సంభాషణలు రాయడానికి అవకాశం లభించిందని తెలిపారు.

## అతనంటే నాకు పిచ్చి .. నా గదినిండా ఆ హీరో ఫొటోలే.



ఫోక్స్ సాంగ్స్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. చూడచక్కని రూపంతో చక్కటి డాన్స్ తో కట్టిపడేస్తుంది ఫోక్ డాన్సర్ నాగ దుర్గ. ఈ చిన్నదానికి సినిమా హీరోయిన్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. ఫోక్ సాంగ్స్ తో పాటు పలు ఇంటర్వ్యూల్లోనూ పాల్గొంటుంది ఈ చిన్నది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగ దుర్గ ఆసక్తికర కామెంట్స్ చేసింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ రోజు టిక్కెట్లు కొని స్నేహితులకు ఇచ్చేదాన్ని. వినాయక చవితి కార్యక్రమాల సమయంలో, జానపద పాటలకు డాన్స్ వేసేసమయంలో నన్ను ప్రభాస్ పాటలకు డాన్స్ చేయమని అడిగేవారు. ప్రభాస్ పాట చేయమని అడిగితే మాత్రం కాదనకుండా డాన్స్ చేసేదాన్ని అని తెలిపింది నాగ దుర్గ. ప్రభాస్ కోసం ఏమైనా చేస్తాననితెలిపింది.

ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ

## ఇండస్ట్రీలో వాడు నా బెస్ట్ ఫ్రెండ్



దర్శకుడు అనిల్ రావిపూడి తన సినీ ప్రయాణం, నటులతో తన అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఐడ్రీమ్ బాపట్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన ప్రారంభ రోజుల గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో నటులు తనను ఇల్-ట్రీట్ చేయడం వంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, తాను "యూజర్ ఫ్రెండ్లీ" స్వభావం కలవాడినని తెలిపారు. ఒక రచయితగా, అసోసియేట్ డైరెక్టర్‌గా ఏకకాలంలో పనిచేయడం తనకు ఎంతో మేలు చేసిందని ఆయన వివరించారు. నటులు డైలాగులు మార్చడంలో లేదా మెరుగుపరచడంలో తనతో ఎక్కువ సమయం గడిపేవారని, రైటింగ్ అనేది తనకు ఎప్పుడూ ఒక కవచంలా నిలిచిందని అనిల్ పేర్కొన్నారు.నటులతో తన అనుబంధం గురించి చెబుతూ, శ్రీనివాసరెడ్డితో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచే శ్రీనివాసరెడ్డి తనకు చాలా దగ్గరని, అందుకే తన సినిమాల్లో ఆయనకు ఎప్పుడూ ఒక చిన్న స్పెషల్ రోల్ ఉంటుందని అనిల్ రావిపూడి తెలిపారు. ఇది తన సినీ ప్రయాణంలో నటులతో ఏర్పడిన దృఢమైన బంధానికి నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే, నటుడు సప్తగిరితో తనకున్న స్నేహం గురించి కూడా అనిల్ రావిపూడి మాట్లాడారు. ఇద్దరూ "ఒరేయ్ ఒరేయ్" అని పిలుచుకునేంత మంచి స్నేహితులని ఆయన స్పష్టం చేశారు. అయితే, సప్తగిరి తన సినిమాల్లో ఎక్కువ కనిపించకపోవడానికి గల కారణాన్ని ఆయన వివరించారు.సప్తగిరి కేవలం ఒకటి రెండు సీన్లు అయితే చేయనని అంటాడని, పూర్తి నిడివి గల, అతనికి తగ్గ మంచి పాత్ర వచ్చినప్పుడు మాత్రమే చేస్తానని చెబుతాడని అనిల్ రావిపూడి తెలిపారు. అందుకే అలాంటి పాత్ర దొరికినప్పుడు తప్పకుండా తీసుకుంటానని ఆయన అన్నారు. ఒకటి రెండు మంచి

## స్నేహితుల దినోత్సవ ప్రత్యేకం: ఒంటరిగా కాదు కలిసి ఎదిగాడు



: సినీ పరిశ్రమలో, విజయం తరచుగా సంబంధాలను మార్చేస్తుంది. కెరీర్‌లు పెరిగేకొద్దీ, పరిచయాల వలయం చిన్నదవుతుంది. పాత స్నేహాల స్థానంలో కొత్త బంధాలు ఏర్పడతాయి, అలాగే ఒకప్పుడు ప్రయాణంలో భాగమైన వ్యక్తులు నెమ్మదిగా తెరమరుగున పడిపోతారు. కానీ అల్లు అర్జున్ ప్రయాణం ఒక విభిన్నమైన కారణంతో ప్రత్యేకంగా నిలిచింది. సంవత్సరాలుగా, అతను కేవలం ఒక విజయవంతమైన కెరీర్‌ను మాత్రమే కాకుండా, తనతో పాటు ఎదిగిన వ్యక్తుల సమూహాన్ని కూడా నిర్మించుకున్నాడు. కొన్ని నెలల క్రితం, ఆఆ23 ప్రకటించినప్పుడు, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు అల్లు అర్జున్ యొక్క అత్యంత సన్నిహితులైన నలుగురు స్నేహితులు సహ-నిర్మాతలుగా చేరడాన్ని చాలామంది గమనించారు. బన్నీ వాస్, సందీప్ రామినేని, నటరాజ్ పిళ్ళై మరియు స్వాతి ఇంతటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడం కేవలం నిర్మాణ భాగస్వామ్యం కంటే లోతైన విషయాన్ని ప్రతిబింబించింది; అది సంవత్సరాల తరబడి ఉన్న నమ్మకాన్ని, స్నేహాన్ని ప్రతిబింబించింది.సంవత్సరాలుగా అల్లు అర్జున్ సన్నిహిత వర్గంలో ఉన్న చాలా మంది, నిర్మాతలుగా అలాగే పారిశ్రామికవేత్తలుగా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఎస్.కె.ఎన్, శరత్ చంద్రనాయుడు, వంశీ నందిపాటి, ధీరజ్ మొగిలినేని, ఏలూరు శ్రీను వంటి వారందరూ ఆయన సన్నిహిత వర్గంలో ఉంటూనే పరిశ్రమలో తమకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని ఏర్పరచుకున్నారు. ప్రతి వ్యక్తి ప్రయాణం వారిదే, అది వారి కృషి, ప్రతిభ అలాగే పట్టుదలతో నిర్మించబడుతుంది. అదే సమయంలో, అల్లు అర్జున్ తన చుట్టూ ఉన్నవారిని నిరంతరం ప్రోత్సహిస్తూ, వారిపై నమ్మకంతో బాధ్యతలు అప్పగిస్తూ, వారు ఎదగడానికి అనువైన వాతావరణాన్ని కల్పించారని పరిశ్రమలోని చాలా మంది గమనించారు. బహుశా అదే ఆయన ప్రయాణాన్ని ప్రత్యేకంగా నిలుపుతుంది.ఆయన కేవలం సినిమాలను

## ఓటీటీలోకి 'లెనిన్'! అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీల సూపర్ హిట్ సినిమా స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




2015లో అఖిల్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అక్కినేని అఖిల్. ఇందులో అతని యాక్టింగ్ కు మార్కులు పడినా సినిమా ఆడలేదు. ఆ తర్వాత కూడా అఖిల్ చాలా సినిమాలు చేసినా సాలిడ్ సక్సెస్ రాలేదు. అయితే లెనిన్ సినిమా రూపంలో ఎట్టకేలకు ఓ మంచి విజయాన్ని అందుకున్నాడు అఖిల్. జులై 10న విడుదలైన ఈ ప్రేమకథా చిత్రం అఖిల్ కు మర్చిపోలేని విజయాన్ని అందించింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ అందుకున్న లెనిన్ ఆ తర్వాత బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు రాబట్టింది. మొదటి మూడు రోజుల్లోనే రూ. 50 కోట్ల క్లబ్ లో చేరిన లెనిన్ ఇప్పటివరకు సుమారు రూ. 90 కోట్ల వరకు రాబట్టిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. సుమారు రూ. 45 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాకు ఇప్పటికే భారీగా లాభాలు వచ్చాయని తెలుస్తోంది. ఇప్పటికీ చాలా చోట్ల లెనిన్ సినిమా థియేటర్లలో ఆడుతోంది. ఈ నేపథ్యంలో ఓటీటీలోనూ అఖిల్ సినిమాను చూడాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో లెనిన్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ పై ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చిందిఖిల్ లెనిన్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం